నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 7 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 18




## ఏఆర్ ఎస్ఐ ఆత్మహత్య

కుటుంబ కలహాలే కారణమా..!

వరుస ఆత్మహత్యలతో పోలీసు శాఖలో కలవరం





7 లో







# కాళేశ్వర ముక్తీశ్వరునికి కొత్త శోభ

42 సంవత్సరాల అనంతరం ఆలయంలో కుంభాభిషేకం

1982లో అప్పటి దివంగత భారత ప్రధాని పీవీ చేతుల మీదుగా సంప్రోక్షణ

తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి చేతుల మీదుగా క్రతువులు

నేటి నుండి ప్రారంభం కానున్న కార్యక్రమాలు

భారీ ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్: కాళేశ్వర ముక్తీ శ్వరునికి కొత్త శోభ సంతరించు కోనుంది 42 సంవత్సరాల అనంతరం కుంభాభిషేక నిర్వహణకు నేడు అంకురార్పణ జరగ నుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి

మిగతా 2లో..

## నిండు ప్రాణం తీసిన ప్రజా పాలన గ్రామసభ

-15రోజులు మృత్యువుతో పోరాటం

-తుది శ్వాస విడిచిన కుమ్మరి నాగయ్య

2 లో





## మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మినీ జాతరకు 5.30 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశాం

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మినీ జాతరను విజయవంతం చేయాలి

20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనాలతో పనులు


జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

2 లో

## తండేల్ సినిమా అసోసియేట్ డైరెక్టర్ గా కురవి కుర్రోడు

నేడు దేశవ్యాప్తంగా విడుదల కానున్న తండేల్

5 లో



# కాళేశ్వర ముక్తీశ్వరునికి కొత్త శోభ

మొదటి పేజీ తరువాయి..

దేవస్థానంలో ఈనెల 7, 8 ,9 తేదీల్లో జరిగే కుంభాభిషేకానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.కుంభాభిషేకం ప్రక్రియ దేవాలయాల్లో నిర్వహించే శక్తివంతమైన పూజ విధానం కాగా ఆలయ ప్రధాన దేవతల ఆధ్యాత్మిక శక్తులను ఏకీకృతం చేయడానికి ఈ క్రతువులు నిర్వహిస్తారు. కుంభాభిషేకాన్ని సంప్రోక్షణం అని కూడా అంటారు. 1982లో అప్పటి దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు, రవాణా శాఖ మంత్రి దివంగత చుక్కారావు ల ఆధ్వర్యంలో కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణ పేరిట శృంగేరి పీఠాధిపతులచే కుంబాభిషేకం నిర్వహించారు. నాటినుండి కాళేశ్వర క్షేత్రం దిన దినిభివృద్ధి చెంది భక్తులకు కొంగుబంగారంగా మారింది. ఆలయ ప్రాశస్త్యం మరింత పెరిగేలా మరోసారి కుంభాభిషేకం నిర్వహించాలని ఆలోచనతో దేవాదాయ శాఖ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ముందుగా దేవాదాయ శాఖ అధికారులు శృంగేరి పీఠాధిపతుల అనుమతి ఆశీస్సులు కోరుతూ వారిని సంప్రదించారు. శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతీ తీర్థ స్వామి వారి సూచనతో ఆంధ్రప్రదేశ్ లోని తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి ఆధ్వర్యంలో కార్యక్రమ క్రతువులు





నిర్వహించనున్నారు అచలాపురం వేద పాఠశాలకు చెందిన దుద్దిల్ల మనోహర శర్మ అవధాని తన శిష్య బృందం చే ఈ కుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరగనుంది ఆలయంలో ముందుగా విజయ గణపతి దేవాలయం వద్ద అభిషేకం నిర్వహించడానికి వీలుగా కర్రలతో పరంజ ఏర్పాటు చేసి



చెక్కలతో గోపురం వద్దకు మెట్లు నిర్మించారు. సుమారు 30 మంది పండితులు గోపురం వద్దకు వెళ్లే విధంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలోని నాలుగు రాజగోపురాలు, గర్భాలయ గోపురాలు, అనుబంధ ఆలయాల కుంభములకు అభిషేకం నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించే కుంభాభిషేకానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె లతో పాటు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ, భారీ ఏర్పాట్లు చేస్తుంది.

### కుంభాభిషేకానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

**శనిగల మహేష్ ఈవో కాళేశ్వరం దేవస్థానం**



కాళేశ్వరం దేవస్థానంలో మహా కుంభాభి షేకానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. గోపురాలకు పరంజాతో మెట్లు పూలతో డెకరేషన్, విద్యుత్ కాంతులు ఏర్పాట్లు చేస్తున్నాం. ఉచిత ప్రసాదం, అన్నదానం భక్తుల కోసం ఏర్పాటు చేశారు. మహా కుంభాభిషేకం మహోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మికంగా గొప్ప అనుభూతిని కలిగిస్తాయి.

### కుంభాభిషేకం అద్భుతమైన ఘట్టం

**పనకంటి ఫణీంద్ర శర్మ ఉప ప్రధాన అర్చకుడు**



కుంభాభిషేక ఘట్టం అద్భుతమైన కార్యక్రమం కుంభాభిషేకం చేయడం ద్వారా స్వామివారి మూర్తి, యంత్రం తేజస్సు పెరగడం ద్వారా మనం కోరిన కోర్కెలు తీర్చడానికి స్వామివారికి బలం చేకూరి భక్తుల కోరిక కోరికలు తీర్చే కొంగుబంగారమై స్వామి వారు మానవాళికి అనుగ్రహాలను కలిగిస్తారు ఈ కుంభాభిషేకంలో మాత్రమే సహస్ర కడాభిషేకం ఈ సహస్ర కడాభిషేకము 1198 కళాశాల తో స్వామివారి అభిషేకించడం విశేషమైన ఘట్టం. ఈ మహా ఘట్టాన్ని తిలకించి దర్శనం చేసుకుంటే పుణ్యం లభిస్తుంది.



## నిండు ప్రాణం తీసిన ప్రజా పాలన గ్రామసభ

### 15రోజులు మృత్యువుతో పోరాటం

### తుది శ్వాస విడిచిన కుమ్మరి నాగయ్య

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు నిండు ప్రాణం బలైపోయింది.పూర్తి వివరాల్లోకి వెళ్తే జనవరి నెలలో ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారుల లిస్టులో తనకు అన్యాయం జరిగిందని, అసలైన లబ్ధిదారులకు కాకుండా అనర్హులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తన చావుతో అయినా అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రజా పాలన గ్రామసభ అధికారుల సాక్షిగా కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి నాగయ్య (నాగేశ్వర్ రావు )అనే రైతు పురుగుల మందు తాగడం జరిగింది.గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు . వైద్యుల సూచనల మేరకు వరంగల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి మెరుగైన చికిత్స అందించారు. గత 15రోజులుగా మృత్యువుతో పోరాడుతూ బుధవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు.



# మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) : ఈ నెల 12 నుండి 15 వరకు మేడారం గ్రామంలో జరగనున్న మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలంలోని మేడారం లో పలు శాఖల అధికారులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించిన అనంతరం గద్దెల ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు.వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని డిపిఓను ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు



చేయడమే కాకుండా మ్యాట్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, డిపిఓ దేవరాజ్, డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఇరిగేషన్ ఈఈ నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు చల్లా, పెద్ది

గీసుగొండ ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య)15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,వరంగల్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్,చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి మృతి చెందగా ఆమె భౌతికకాయాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి,దొంగల రమేష్,గుర్రం రఘు,జయపాల్ రెడ్డి,శ్రీకాంత్, ప్రమోద్,మున్నా,రాజేందర్,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ని పరామర్శించిన బిజెపి నాయకులు




వర్ధన్నపేట.ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ ఇటీవల మరణించగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్ మరియు జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి వెంకటమ్మ చిత్రపటానికి నివాళులర్పించి అరూరి రమేష్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



మల్హార్, ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఎండీ రహ్మాన్ గురువారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు రహ్మాన్ భౌతిక ఖాయానికి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని అధైర్య పడవద్దని బిఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు, మాజీ మండల అధ్యక్షులు ఎండి తాజాద్దీన్, యూత్ మండల అధ్యక్షులు జాగరి హరీష్, నాయకులు అన్నంనేని మధుసూదన్ రావు, నాయకులు మల్క రాజేశ్వర్ రావు, తిక్క వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మళ్ళీ బీఆర్ఎస్‌నే కోరుకుంటున్నారు



**రానున్న రోజుల్లో రాజకీయాల్లో యువతే కీలకం**

**కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీల మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి**

**రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి**

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

గీసుగొండ ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్ర ప్రజలు మళ్ళీ బీఆర్ఎస్ నే కోరుకుంటున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలపై ప్రజలు గుర్రుగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం హన్మకొండలో తన నివాసంలో సంగెం,గీసుగొండ,ఖిలా వరంగల్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులతో సమావేశయ్యారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ కు త్వరలోనే మంచిరోజులు రాబోతున్నాయని,యువత రాజకీయాల్లో రావాలని తెలిపారు.రానున్న రోజుల్లో యువతదే రాజకీయాల్లో కీలక పాత్ర అని,సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలని సూచించారు.420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం హేయమైన చర్య అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమకేసులకు బయపడేది లేదని,ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికి రెప్పల కాపాడుకుంటానన్నారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను,అక్రమాలను గమనిస్తున్నారని,రానున్న స్థానిక



సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.గ్రామంలో ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు.రాష్ట్ర ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ ను కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు సిరెసే శ్రీకాంత్,కోట ప్రమోద్,మంద రాజేందర్,మున్నా, అభిషేక్,ఉజ్వల్,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చెరువు కుంట శిఖాలకు రక్షణ లేదా... ?

**అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి ఆంతర్యం ఏమిటి..?**

వర్ధన్నపేట.ఫిబ్రవరి06(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండలంలో రెవెన్యూ గ్రామాలలోని చెరువు లు కుంటల శిఖాలా భూములు ఆక్రమణకు గురవుతున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారని, ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులే ఆక్రమించుకున్న వారికి మద్దతుగా నిలవడంతో ఆంతర్యం ఏమిటని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వివిధ గ్రామాలలోని వ్యక్తులు ప్రభుత్వ భూములు (శిఖాలు) ఆక్రమణ గురైనయని ఫిర్యాదులు చేసిన మేము ఇక్కడికి ఉద్యోగానికి రాకముందే గుర్త్రైనై మాకు సంబంధం లేదని చేతులు దులుపుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటి అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ చెరువులు కుంటల భూములను గుర్తించి అక్రమ దారుల నుండి విడిపించి రక్షణ కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## మానవత్వం చాటుకున్న చాగల్లు గ్రామస్తులు

**మృతుని కూతురు పేరుమీద సుకన్య యోజన కింద 58.2 వేలు డిపాజిట్**



స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన మారేడుపాక వేణు అనారోగ్య కారణాలతో గత నెల మృతి చెందారు.మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్ల సిరినందన,శ్రీ హర్షిణి ఉన్నారు.చిన్న వయసులో భర్తను, తండ్రిని పోగొట్టుకుని ధీన స్థితిలో ఉన్నటువంటి ఆ కుటుంబాన్ని చూసి చలించి పోయిన మాజీ ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, సత్తు అనిల్,గాండ్ల సతీష్ లు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఆలోచనతో వారు కొంత ఆర్థిక సాయం చేయడంతో పాటు గ్రామంలోని పలువురు దాతల వద్దకు వెళ్లి ఆర్థిక సాయం చేయాలని అడిగారు.దీనితో స్పందించిన దాతలు తమవంతు ఆర్థిక సాయం చేయగా మొత్తం 58 వేల రెండు వందల రూపాయలు జమ అయ్యాయి.ఆ మొత్తాన్ని మృతుని చిన్న కూతురు మారేడుపాక శ్రీ హర్షిణి పేరుమీద సుకన్య యోజన కింద పోస్టాఫీసులో డిపాజిట్ చేయడం జరిగింది.డిపాజిట్ చేసిన సేవింగ్ ఖాతా బుక్ ను గురువారం మృతుని కుటుంబ సభ్యులకు వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో దోమల ప్రభాకర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవారెడ్డి,పోగుల సుధాకర్ పటేల్, మాజీ సర్పంచ్ హిమ బిందు, ఇల్లందుల ప్రతాప్,రంగు ఎల్లయ్య,సొన్నాయిల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద




నర్సంపేట, ఫిబ్రవరి 06 ,మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల లెక్చర్ హాల్ హాస్టల్ లో పర్యటించి వైద్య విద్యార్థులలో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంద అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హాస్పిటల్ లో ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని పేర్కొన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాల తో పాటు వైద్య కళాశాల లో పూర్తి స్థాయి లో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్, ప్రొఫెసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### నవగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న గండ్ర జ్యోతి



శాయంపేట, ఫిబ్రవరి 6, మేజర్ న్యూ సూర్య : మండలంలోని పత్తిపాక గ్రామంలో ఆదిత్యాది నవగ్రహ పునః ప్రతిష్ట మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం బిఆర్ ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు, మాజీ జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొనగా పత్తిపాక గ్రామ భక్తబృందం ఘన స్వాగతం పలికారు.అనంతరం దేవత మూర్తులను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొని తమ భక్తిని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మారేపల్లి మోహన్, పసుల ప్రవీణ్ కుమార్,గాజే రాజేందర్, దాసి శ్రావణ్ కుమార్, మారేపల్లి నందం, గంట శ్యామ్ సుందర్ రెడ్డి, సావుల్ల కృష్ణయ్య, కరణ్ బాబు, బండ నారాయణరెడ్డి, పల్లవిన రామరాజు, గజ్జి రాజు, పోతుగంటి సుభాష్, మాందాడి రాజు, కుసుమ రమేష్ పాల్గొన్నారు.



# డయాలసిస్ పేషెంట్లకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**-ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ): ఆస్పత్రిలో డయాలసిస్ పేషెంట్లకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసి, డిఈఐసి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆర్బీఎస్కె ఆధ్వర్యంలో నడిచే (డిఈఐసి)ని తక్షణమే సేవలను ప్రారంభించాలని పిల్లలకు కావాల్సిన ఫిజియోథెరపీ,డెంటల్, తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత వైద్య అధికారులకు సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తొర్రూరు లో డయాలసిస్ సెంటర్ మిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని, సూచించారు.ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.





# 100 శాతం ఫలితాలు సాధించాలి

**విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను అందుబాటులోకి తేవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

చిల్పూరు, ఫిబ్రవరి 06 ,మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం చిల్పూర్ మండలం రాజవరం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు స్టాక్ రిజిస్టర్ ల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలను పెంపొందించేందుకు నిర్మించిన గదులను వినియోగించుకోవాలని కెజిబివి ప్రత్యేక అధికారి ప్రశాంతికి తెలిపారు. పాఠశాల మరమ్మతుల పనులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల గదుల కిటికీలు, తలుపుల పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.వంటగదిని పరిశీలించి విద్యార్థుల భోజనం కొరకు వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షల సమయం సమీపించినందున విద్యార్థులు అందరూ హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. గణితం పై పట్టు సాధించేందుకు స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. 100 శాతం ఫలితాలు సాధించాలన్నారు. వైద్య సౌకర్యాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుంటూ సమయానికి ఆహారం, నిద్ర అవసరమని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. తద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఇతర వసతులపై కలెక్టర్ ఆరా తీయగా త్రాగునీటికి, వినియోగానికి నీరు సరిపోవట్లేదని క్రీడా వస్తువులు సరిపోను లేవని, డిజిటల్ తరగతుల ఎక్విప్మెంట్ రిపేర్ చేయించాలని కలెక్టర్ దృష్టికి తేగా వేసవి దృష్ట్యా బోర్ లో భూగర్భ జలాలు అడుగంటినందున నీరు తక్కువగా వస్తున్నదని స్పెషల్ ఆఫీసర్ వివరించారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం చిల్పూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి రికార్డుల నిర్వాణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణి పెండెన్సీ , ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, ధ్రువీకరణ పత్రంల జారి పై అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్టీవో డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి, ఎంపీడీవో వెంకన్న, తాసిల్దార్ సరస్వతి, డిటి రామారావు కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# జిల్లా నుండి ఎగుమతులను పెంపొందించడానికి కృషి చేయాలి



## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ): జిల్లా నుండి ఎగుమతులను పెంపొందించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాస్థాయి ఎగుమతుల ప్రోత్సాహ కమిటీ యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి ఎగుమతులను పెంపొందించడానికి ప్రత్యేకమైన కార్యాచరణ, ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు, ఉత్పత్తి అయ్యే రెడ్ చిల్లి, గ్రైనేట్ , రైస్ తదితర ముడి సరుకుల ఎగుమతుల ను మరింత పెంచడానికి పరిశ్రమల శాఖ వ్యాపారులు కృషి చేయాలని సూచించారు, అందుకు సంబంధించి పక్క యాక్షన్ ప్లాన్ ప్రకారం, రైస్, రెడ్డి చీల్లి, గ్రైనేట్ తదితర వ్యాపారాలకు సంబంధించి విభాగాల వారీగా సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీల ద్వారా జిల్లాలో ఉత్పత్తి అయ్యే ముడి సరుకులను మరింత వ్యాపార అభివృద్ధి చేయుటకు తీసుకోవలసిన చర్యల పై సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు రైస్, పామ్ ఆయిల్, మిర్చి పంట, ఉత్పత్తులు ఎగుమతి చేయాలని సూచించారు.జిల్లాలో 70 రైస్ మిల్లులు, స్టోన్ క్రషర్స్ 11 చి ల్లి ప్రాసెసింగ్ యూనిట్స్ (3), కాటన్ జిన్నింగ్ ప్రాసెసింగ్ యూనిట్లు (6), కోల్ స్టోరేజీలు (5), గ్రైనేట్ మైనింగ్ (50) ద్వారా వ్యాపార అభివృద్ధి చేయాలని, జిల్లాకు సంబంధించిన ఉత్పత్తులను జాతీయ అంతర్జాతీయ రాష్ట్ర స్థాయిలలో జరిగే ట్రేడ్ ఫెయిర్లలో



ప్రదర్శించాలని సంబంధిత శాఖ అధికారులకు, యజమానులకు తెలిపారు.ఈ యాక్షన్ ప్లాన్ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డిజిఎఫ్టి కె వి ఎస్ శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శీలం శ్రీమన్నారాయణ రెడ్డి, డి ఆర్ డి ఓ మధుసూదన రాజు, డి ఏ ఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎడి మైనింగ్ వెంకటరమణ, డి హెచ్ ఓ మరియాన్న, రైస్ మిల్లర్లు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



### తడి పొడి చెత్తను వేరువేరుగా అందించడం పై

# అవగాహన కల్పించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### సెగ్రిగేషన్ కంపోస్ట్ యూనిట్ల పరిశీలన


వరంగల్ టౌన్, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య: తడి పొడి చెత్తను వేరువేరుగా అందించడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. హనుమకొండ లోని మున్సిపల్ గెస్ట్ హౌస్ లో నిర్వహిస్తున్న సెగ్రిగేషన్ (తడి పొడి చెత్త ను వేరు చేయడం) కంపోస్టు యూనిట్లను కమీషనర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తం గా సమగ్ర సానిటేషన్ విధానాలను అవలంబించడానికి ప్రయోగాత్మకంగా హన్మకొండ పరిధి లో 6 ,49 డివిజన్ లను ఎంపిక చేసి అట్టి డివిజన్ లలో వేరు గా చెత్త సేకరణ చేయడం అలా సేకరించిన తడి చెత్త ను మున్సిపల్ గెస్ట్ హౌస్ యందు కంపోస్టు యూనిట్ కు చేర్చడం దానిని ఎరువుగా మార్చడం తో పాటు పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని ఇట్టి ప్రక్రియ రెండు డివిజన్ లలో విజయవంతం ఐతే బల్దియా వ్యాప్తం గా అన్ని డివిజన్ లలో అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ , సానిటరీ సూపర్వైజర్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు గోల్కొండ శ్రీనివాస్ ,శ్యామ్, రాజ్ అనిల్ ,సంపత్ రెడ్డి, నిరంజన్, వెంకన్న తోపాటు ఐటిసి ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు



# తండేల్' సినిమా అసోసియేట్ డైరెక్టర్ గా కురవి కుర్రోడు

## నేడు దేశవ్యాప్తంగా విడుదల కానున్న తండేల్

కురవి ,ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన ఓ..కుర్రోడు ఒంటరిగా సినిమారంగుల ప్రపంచం వైపు అడుగులు వేసాడు.., అడ్డుగా వచ్చిన అవరోధాలను దాటుకుంటూ తన కు తానే ఓ..బాటను వేసుకున్నాడు. కఠోరశ్రమతో భారీ అంచనాల నడుమ అసోసియేట్ డైరెక్టర్ గా ఎదిగాడు. భారతదేశ వ్యాప్తంగా నేడు (ఈనెల 7వ తేదీన) విడుదల కానున్న నాగచైతన్య సాయిపల్లవి నటించిన తండేల్ చిత్రంతో తానేం చేసాడో చూపించబోతున్నాడు.మహబూబాబాద్ జిల్లా



₹కురవి మండలకేంద్రానికి చెందిన కొదుమూరి వెంకటేశ్వర్లు-నాగమణి దంపతుల చిన్నకుమారుడు కొదుమూరి శ్రీనాథ్. మొదటినుంచీ సినిమాలపై ఆసక్తితో చిన్నతనం నుండే షార్ట్ ఫిల్మ్ ల నిర్మాణంతో తన ప్రతిభను చాటుకున్నారు.సినిమారంగంలో నిలదొక్కుకోవాలనే ఆశతో ఆలోచనతో



అటువైపుగా అడుగులు వేసాడు. మొదట అమ్మ, నాన్న, కుటుంబసభ్యులు కొంత ఆందోళనకు గురైనా... శ్రీనాథ్ బలమైన ఆకాంక్ష, కష్టపడుతున్న తీరు క్రమంగా వారిలోను మార్పు తెచ్చింది. అడ్డు చెప్పడం మానుకొని, ఆసరాగా నిలవడం ప్రారంభించారు. తాను ఏం..చేస్తున్నాను, ఎక్కడ, ఎప్పుడు, ఎలా



ఉంటున్నాను, అనే ఏ..అంశాన్ని ఇంటిదాకా, తన ఊరుదాకా..., రానిచ్చేవాడు కాదు శ్రీనాథ్... ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అసోసియేట్ డైరెక్టర్ స్థాయికి చేరుకున్నాడు. భారీ తారాగణంతో, భారీ అంచనాలతో నిర్మించబడిన తండేల్ సినిమా కు అసోసియేట్ డైరెక్టర్ గా వ్యవహరించాడు. తన ఇంటి పేరుతో పాటు తన ఊరి పేరు కూడా వెండితెరపై కనపడాలని తన ఊరి పేరు (కురవి)ను పేరు లో భాగం చేసుకున్నాడు శ్రీనాథ్. ఈ చిత్రం ఘన విజయాన్ని సాదించాలని, మన.. కురవి కుర్రోడు కొదుమూరి శ్రీనాథ్ దర్శకుడిగా ఎదగాలని గ్రామస్తులు, జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి



జఫర్ గడ్, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇబ్బడిముబ్బడిగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి గుండె బోయిన రాజు డిమాండ్. గురువారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలులో మొండిచేయి చూపిస్తుందని అన్నారు. 2 లక్షల రూ.ల రుణమాఫీ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వారన్నారు. ఎటువంటి కండీషన్లతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి 2 లక్షల రుణమాఫీని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే అమలు చేసినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి 12 వేల రూ.ల చొప్పున తక్షణమే ఇవ్వాలని అన్నారు. గ్రామస్థాయిలో దరఖాస్తులు తీసుకొని అమలులో వచ్చే సరికి ఉపాధిహామీ పనికి లింకుచేసి వేలాది మంది లబ్దిదారులను అనర్హత కింద తేల్చారని, తక్షణమే ఉపాధిహామీ పనులతో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలన్నారు. . హామీలు ఇవ్వడమే తప్ప, అమలులో చూసే సరికి ఏరు దాటే వరకు ఓడ మల్లయ్య, ఏరు దాటాక బోడ మల్లయ్య అన్న చందంగా కాంగ్రెస్ తీరుందని విమర్శించారు. గత ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాల అమలులో ఇదే తీరున వ్యవహరించి ఓటమి చవిచూసిందని గుర్తు చేశారు. రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేల రూ.ల వాగ్దానం నిలబెట్టుకోవాలని, రెండు పడకల గదులను లబ్దిదారులకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తగిన కేటాయింపులు చేయలేదు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో రాజీ ధోరణి, అలసత్వం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపైన పోరాటానికి ముందుకు రావాలని సిపిఎం పార్టీ దీనికి పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. రాబోయే కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళనా పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, యాతం సమ్మయ్య, నక్క యాకయ్య, రాపర్తి రజిత తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల - భూపాలపల్లి రోడ్డు పనులు వెంటనే చేపట్టాలి

**దురుద్దేశంతోనే రోడ్డు నిర్మాణంపై మంత్రి శ్రీధర్ బాబు కాలయాపన**

**మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు**



మల్హార్, ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల నుండి - భూపాలపల్లి జిల్లా కేంద్రానికి కిషన్ రావుపల్లి అటవీ ప్రాంతం మీదుగా వెంటనే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోనే శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన తాడిచర్ల లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ మారుమూల ప్రాంతాల్లో రవాణా సౌకర్యం కల్పించాలనే సదుద్దేశంతో ఆనాడు మంథని టూ తాడిచర్ల మానేరు వంతెన నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి కిషన్రావుపెల్లి అటవీ ప్రాంతం మీదుగా రోడ్డు పనులు పూర్తి చేయడానికి ఫారెస్టు అనుమతులు తీసుకోచ్చారని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రస్తుత మంథని శాసనసభ్యులు ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తాడిచర్ల మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రోడ్డు పనులు పూర్తి చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ప్రజలను నమ్మించి వాళ్ల ఓట్లతో గెలిచి 15 నెలలు కావస్తున్న ప్రజలను, ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మాజీ శాసనసభ్యులు పుట్టా మధుకర్ కు క్రెడిట్ దక్కుతుందనే దురుద్దేశంతోనే మంత్రి శ్రీధర్ బాబు ఈ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సుమారు ఐదు కోట్ల రూపాయలు వెచ్చించిచాడానికి కాలయాపన ఎందుకని విమర్శించారు. చిత్తశుద్ధితో తక్షణమే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీ అబద్దపు వాగ్దానాలను ప్రజాక్షేత్రంలో ఎక్కడికక్కడ ఎండకడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండి తాజాద్దీన్, యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, తాడిచర్ల మాజీ సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు రావుల కల్పన మొగిలి, గ్రామ శాఖ అధ్యక్షులు మధుసూదన్ రావు, నాయకులు నారా రమేష్, మల్కా రాజేశ్వరరావు, నారా సమ్మయ్య, బొంతల రమేష్, మల్కా కిషన్, కామ శంకర్, తిక్క వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## తెలుగు వెలుగు నంది అవార్డు పొందిన అర్చకులు భాను ప్రకాష్ శర్మను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం

ఏటూరునాగారం. ఫిబ్రవరి 6మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో అర్చకులుగా పనిచేస్తున్నటువంటి ఎలా ప్రగడ భాను ప్రకాష్ శర్మ ఇటీవలే తెలుగు వెలుగు నంది అవార్డు పొందిన శుభ సందర్భంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో అర్చకులు భాను ప్రకాష్ శర్మని ఆర్యవైశ్య సంఘం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అధ్యక్షులు బచ్చు సతీష్ కుమార్, బచ్చు సత్యనారాయణ, వెలగందుల మాధవ్, గుంత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్: ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ అన్నారు. పట్టణంలోని స్థానిక రావినారాయణరెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ నాయకులు జాతీయ సమావేశాల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ మాట్లాడుతూ హైదరాబాద్ ఫిబ్రవరి 9,10 తేదీల్లో నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని.ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి హాజరువుతున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై మతతత్వ భావజాలాన్ని రుద్దడానికి ప్రయత్నిస్తుందని, విద్యను కాషాయీకరణ, ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు.

అంబేద్కర్, భగత్ సింగ్, పెరియర్ మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల నుండి తొలగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం బడ్జెట్లో విద్య రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్ లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం హాస్టల్లో అమలు చేయడం లేదని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని జోసెఫ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జక్కుల అనిరుద్,మొర్రే సాయి కృష్ణ, దొంతరబోయిన అజయ్, సురేంద్ర చారి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రుణ మాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు

# త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలి

**డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

వర్ధన్నపేట. ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయం లో తెలంగాణ రాష్ట కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా సూచించారు. అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువు లోగా సాధించాలని, ప్రతి నెల వారీగా వ్యక్తిగత





పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓ గారిని ఆదేశించారు సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. ఐఆర్ఏసి నామ్స్ కి లోబడి 31.03.2025 సంవత్సరానికి గాను నిరార్ధక ఋణాలుగా వర్గీకరించబడిన మొండీ బకాయిలను 2% కి మించకుండా రికవరీ చేయాలనీ మేనేజర్లను ఆదేశించడం జరిగింది.ఎన్పిఏ 2% లోబడి టర్నోవర్ 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నం చేయాలని అన్నారు.తదుపరి జరగబోయే నాబార్డ్ వారి సమీక్ష నందు కూడా మన బ్యాంక్ ఏ ర్యాంకు అవార్డు గా పొందడానికి అందరూ ఆర్బీఐ మరియు నాబార్డ్ ఆదేశాలను పాటిస్తూ బ్యాంక్ అబివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్,డీజీఎం అశోక్,ఏజిఎంలు మధు,గొట్టం స్రవంతి, బోడ రాజు,గంప శ్రవంతి,కృష్ణ మోహన్, డిఆర్ ఓఎస్డీ విజయ కుమారి,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.



# ఏఆర్ ఎస్ఐ ఆత్మహత్య



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో నివాసం ఉంటున్న ఏఆర్ ఎస్ఐ సువర్ణపాక లక్ష్మీనర్సు (36) గురువారం ఉదయం సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో 15వ బెటాలియన్ లక్ష్మీనరసు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల పోలీస్ స్టేషన్లో ఏఆర్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నాడు. లక్ష్మీనరసు భార్య కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుండగా ఇద్దరికీ అనుకూలంగా ఉంటుందని పసరా గ్రామంలో వీరు నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో గురువారం ఫ్యాన్ కు ఉరి వేసుకొని లక్ష్మీనరసు మృతి చెందాడు. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో పసరా ఎస్సై అచ్చ కమలాకర్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మలుగు ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. కాగా కుటుంబ కలహాల కారణంతోనే ఎస్సై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు విశ్వసనీయంగా సమాచారం. ములుగు జిల్లాలో గతంలో వాజేడు ఎస్సై సర్వీస్ రివాల్వర్ తో ఆత్మహత్య చేసుకోగా ఇదే జిల్లాలో మరో ఎస్సై ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం పోలీస్ శాఖలో కలవరం లేపుతుంది.

# బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలి

**-అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

**-బాలికా సంరక్షణ పై సాంస్కృతిక కార్యక్రమాలు**

**-రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికలను అభినందించిన అడిషనల్ కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7,మేజర్ న్యూస్ (సూర్య): బాలికలు చదువుతోపాటు క్రీడా,సామాజిక అంశాలు, ఆర్థిక అభివృద్ధి,స్వయం రక్షణలో ముందుండాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.జాతీయ బాలిక దినోత్సవం25, సందర్భంగా గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ, శిశు, సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అయన హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బేటి బచావో బేటి పడావో నినాదంతో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ సమాజంలో బాల బాలికలు సమానమని, బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలికలు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని వారు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సాధన కొరకు కృషి చేయాలని, అధికారులంతా బాలికల అభ్యున్నతకి తోడ్పాటును అందించాలని సూచించారు. బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాల న్నారు. కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు సరైన దిశానిర్దేశం చేస్తూ బావిభారత



పౌరులుగా తీర్చిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు.ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని కోరారు. ఆడపిల్లలపై ఇంకా కొన్ని చోట్ల జరిగే అఘాయిత్యాలు, భ్రూణ హత్యలు, పిండ నిర్ధారణా పరీక్షలు, పూర్తి స్థాయిలో నిర్మూలించుటకు సమాజంలోఅవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, భిక్షాటన, అత్యాచారాలు, భ్రూణ హత్యలు,బాల కార్మిక నిర్మూలన, వేధింపులు, అక్రమ దత్తత నిర్ములించి, బాలికల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. విద్యతోపాటు సామాజిక అంశాలు, క్రీడలు, ఆర్థిక అభివృద్ధి, స్వయం రక్షణ పై ప్రభుత్వం అనేక కార్యక్రమాలు పథకాలు నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాల్లో బాలికలు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్పర్సన్ జి. నాగవాణి, డిఇఓ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ మురళీధర్,డి ఆర్ డి ఓ మధుసూదన రాజు, సి డబ్ల్యూ సి మెంబర్స్ డేవిడ్, అశోక్ కుమార్, డిడబ్ల్యుఓ ధనమ్మ, తదితరులు జాతీయ బాలిక దినోత్సవం గురించి మాట్లాడారు.అంతకుముందు బాలికలు మహిళా బాలికా సంరక్షణ పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికలను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓలు నిలోఫర్, శిరీష, ఎల్లమ్మ, రాజ్యలక్ష్మి, లక్ష్మి, కమల, విజయలక్ష్మి, ఇందిరమ్మ, సఖి సెంటర్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# చదువుల్లో అత్యుత్తమ ప్రతిభను చాటాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థినులు చదువుల్లో అత్యుత్తమ ప్రతిభను చాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ రెడ్డి కాలనీలోని తెలంగాణ ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికను పరిశీలించారు. వంట సామగ్రి భద్రపరిచిన స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. భోజనశాలను పరిశీలించి వివరాలను బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పరాణి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినుల విద్యా ప్రగతి, వసతి గృహంలో కల్పిస్తున్న సదుపాయాలు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ కళాశాలలకు ఆర్టీసీ బస్సులలో వెళ్తున్నామని, కళాశాల వసతి గృహం వద్ద ఆర్టీసీ బస్సులు ఆగే విధంగా చూడాలని కలెక్టర్ ను విద్యార్థినులు కోరారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సులు ఆగేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులనులకు మెనూ ప్రకారం అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు. వసతి గృహానికి దోమలు రాకుండా మెష్ ను ఏర్పాటు చేయించాలన్నారు.


కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ఎస్టిపిల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించండి

### హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద యూజీడి ప్రాథమిక సర్వే పూర్తిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హనుమకొండ, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య: ఎస్టిపి ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయం లోని మినీ సమావేశ మందిరంలో బల్దియా ఆధ్వర్యం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మురుగు నీటి నిర్వహణ వ్యవస్థ, ఎస్ టీ పి ల ఏర్పాటు కోసం స్థలాల గుర్తింపు పై అధికారులు, కన్సల్టెన్సీ లతో జరిగిన సమన్వయ సమావేశంలో ఎన్ కే బిల్ కాన్ ప్రైవేటు లిమిటెడ్ కన్సల్టెంట్ ప్రతినిధులు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో కలెక్టర్ల తో పాటు కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే





ఇరు జిల్లాలకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొని సమీక్షించారు.వరంగల్ మహా నగరంగా పాలక సంస్థ పరిధిలోని 2055 సంవత్సరం వరకు సుమారు 21.31 లక్షల జనాభాకు ఆవసరమయ్యే ప్రణాళికలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాథమిక సర్వేను నిర్వహించినట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అందుకుగాను 9 జోన్లను ఏర్పాటు చేసి, ప్రతి జోన్లో సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు ఆయా ప్రాంతాల్లో అవసరమైన స్థలం గురించి కన్సల్టెన్సీ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ సర్వేలో ఎస్టీపీల కొరకు స్థలాల ఫీజిబిలిటీని సంబంధిత రెవెన్యూ అధికారులు బృందాలను ఏర్పాటు చేసుకొని క్షేత్రస్థాయిలో ఆయా స్థలాలను పరిశీలించి త్వరితంగా ఎంపిక చేయాలన్నారు.ఆయా మండలాల పరిధిలో సాధ్యపడకపోతే మరో ప్రాంతాన్ని అధికారులు గుర్తించాలన్నారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనివాసరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, రాథోడ్ రమేష్, కూడా సిపిఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ రవీందర్ రాధాకర్ ఇరిగేషన్ అధికారి సీతారాం, ఈఈ లు తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

నల్లబెల్లి, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం ఉదయం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ స్టేషన్ ఆఫీసర్ ఎక్కడ వున్నారు, మిగితా సిబ్బంది ఏం విధులు నిర్వహిస్తున్నారో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ను సీపీ అడిగి తెలుసు కోవడంతో పాటు స్టేషన్ పరిసరాలను సీపీ పరిశీలించారు.






## మాజీ ఎమ్మెల్యే అరూరికి

# బీజేపీ నేతల పరామర్శ



వర్ధన్నపేట,06ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు అరూరి రమేష్ ను భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్,జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డిలు పరామర్శించారు.ఇటీవలే అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ మరణించగా గురువారం జఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలోని అరూరి రమేష్ స్వగృహంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్,జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డిలు వెంకటమ్మ చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు. అనంతరం అరూరి రమేష్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

# దంత వైద్యులు డాక్టర్ భరత్ సేవలు అద్వితీయం

### దంత వైద్యులు అందుబాటులో ఉండడం వల్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తున్న పట్టణ ఇరు ప్రాంతాల ప్రజలు



వర్ధన్నపేట.ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట పట్టణ కేంద్రం ఏరియా హాస్పిటల్ లో ధంట వైద్యులు అందుగుబాటులో ఉండ డంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న పట్టణ ఇరు ప్రాంతాల ప్రజలు. వర్ధన్నపేట హాస్పిటల్ ఏర్పడిన నాటి నుండి గత ఆరు నెలల క్రితం వరకు ఎటువంటి వైద్య సేవలు లేక వర్ధన్నపేట మారు మూల ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని వేల రూపాయలు వెచ్చించి జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ లను సంప్రదించేవారు.ఈ రోజున ఏరియా హాస్పిటల్ లో అనుభవం కలిగిన డాక్టర్ భరత్ కుమార్ అందుబాటులో ఉండడంతో సకాలంలో వైద్యం అందిస్తుం డడంతో మారుమూల ప్రాంత ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. పేద అణ గారిన ప్రజలు ఒకప్పుడు దంత రోగాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని కూలి నాలి చేసిన డబ్బులు ప్రైవేట్ హాస్పిటల్ లకు ధారపోసేదని భరత్ కుమార్ సేవలనీ ఉపయోగించుకున్న వారు వినలేని ఆనందాన్ని వ్యక్తపరిచారు.



# దేవస్థానం ఆదాయం..ఆలయ అభివృద్ధికా? కమీటిలకా?

### దేవస్థానం ఆదాయంపై పాత, కొత్త కమిటీలు గ్రామస్తులకు లెక్కలు చెప్పకపోవడానికి అంతర్యం ఏమిటి?

వర్దన్నపేట ఫిబ్రవరి06(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవుని కళ్యాణం, పట్నాలు ఒగ్గు పూజారులచే నిర్వహించబడును. అదేవిధంగా ఈ సంవత్సరం 2025 సంక్రాంతి కూడా జాతర నిర్వహించారు అయితే ఈ ఆలయానికి గత పది సంవత్సరాల నుండి గ్రామంలోని పెద్దలచే కమిటీ వేసి, ఆ కమిటీ ఆధ్వర్యంలోజాతర నిర్వహించడం జరుగుతుంది. గడచిన పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం చేత బీఆర్ఎస్ నాయకులే కమిటీ అధ్యక్షునిగా కొనసాగారు. కానీ ఆలయానికి సంబంధించిన లెక్కలు గ్రామానికి, గ్రామ ప్రజలకు తెలియపరచలేదు. గత సంవత్సరం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామంలోని కాంగ్రెస్ పెద్దలు కమిటీ కోసం ఎమ్మెల్యే దగ్గర కుస్తీ పడి బీఆర్ఎస్ నాయకులతో గొడవపడి కాంగ్రెస్ పార్టీ నాయకున్ని కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకొని, కాంగ్రెస్ నాయకులు కమిటీ సభ్యులుగా రెండు సంవత్సరాల నుండి కొనసాగుతున్నారు. వారు కూడా ఆలయానికి సంబంధించిన లెక్కలు గ్రామ ప్రజలకు తెలియపరచలేదు. మరి ఈ సంవత్సరం కనీసం ఒగ్గు పూజారులకు ఇచ్చే వాటాల విషయంలో కూడా



కమిటీ సభ్యులకు ఒగ్గు పూజారులకు పరస్పర ఆరోపణలు జరుగుతున్నాయని గ్రామస్తుల ఆరోపణ.ఇప్పటికైనా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు చొరవ చూపి, కొత్త కమిటీని నియమించేటప్పుడు ఎంత శ్రద్ధ చూపారో అదే విధంగా దేవుని సొమ్మును దేవుని ఆలయ అభివృద్ధికి చెందే విధంగా గ్రామస్తులకు లెక్కలు చూపి, ఆలయ అభివృద్ధి చేయాలని గ్రామస్తులు,భక్తులు వేడుకుంటున్నారు.

## టిజిసిజిటిఏ డైరీని ఆవిష్కరించిన డాక్టర్ సంతోష్ కుమార్

పరకాల, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య, పరకాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో గురువారం పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ టిజిసిజిటిఏ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడారు. కార్యక్ర మంలో టిజిసిజిటిఏ సభ్యులు పాల్గొన్నారు.




# కుమ్మరి నాగేశ్వరరావు మరణం తీరని లోటు

### ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించి, కుటుంబానికి న్యాయం చేయాలి

### నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారుల లిస్టులో తన పేరు లేదని, అర్హులకు కాకుండా అనర్హులకు మాత్రమే పెద్దపీట వేశారని తన చావుతో అయినా అధికార యంత్రాంగంలో మార్పు రావాలని అధికారుల సాక్షిగా పురుగుల మందు త్రాగడం జరిగింది.గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్చి వైద్యం చేపించడం జరిగింది. మృత్యువుతో పోరాడుతూ నాగయ్య నిన్న రాత్రి మృతి చెందారు. మరణ వార్త విన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థీదేహానికి నివాళులు అర్పించి, పంచనామా చేపించడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభలు పెట్టి పోలీస్ పాలన చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. అమాయక ప్రజలకు లేనిపోని మాయమాటలు చెప్పు స్థానిక సంస్థల్లో ఓట్లు వేపించుకోవాలని ప్రయత్నం చేసారన్నారు. మృతుడు నాగయ్య కుటుంబానికి 25లక్షల రూపాయల నష్టపరిహారం మరియు కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ



ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకుల కాకులమర్రి ప్రదీప్ రావు,ములుగు నియోజకవర్గం నాయకులు భూక్య జంపన్న, శ్రీనివాస్ రెడ్డి, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి గుండుసున్న




## ప్రజా సంఘాల పోరాట వేదిక

ఏటూరునాగారం ఫిబ్రవరి 6మేజర్ న్యూస్ సూర్య: ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తెలంగాణ ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏటూనాగారం బస్టాండ్ సెంటర్లో మండల ప్రజా సంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ మాట్లాడుతూ. సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, గీతా కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసి సంఘం. సంఘల నాయకులు పాల్గొన్నారు ఈ పార్లమెంట్ సమావేశాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ కు ఏ మాత్రం బడ్జెట్ కేటాయించకుండా సవితి తల్లి ప్రేమ చూపారని రాష్ట్రంలో బిజెపికి చెందిన 8 మంది పార్లమెంట్ సభ్యులు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏమి ప్రయోజనమని ఉన్నా కూడా లేనట్టేనని ఆంధ్రప్రదేశ్ కు మాత్రం ప్రభుత్వం నిలబడటానికి కారణమయ్యారు కాబట్టి వారికి మాత్రం బడ్జెట్ కేటాయించి తెలంగాణ పై ఇంత వివక్ష చూపడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని రైతులు పండించిన దుయ్యబట్టారు.పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసి ఎం.ఎస్.పి చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని పార్లమెంట్లో స్పష్టం చేసి రైతన్నలను నడ్డి విరిచి మార్కెట్ శక్తుల దోపిడీకి వదిలేసి. ఎరువులపై సబ్సిడీలో కోత పెట్టి ధరల పెరుగుదలకు కారణమవుతూ రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతూ. రుణమాఫీ ఊసే లేదని అదేవిధంగా ఉపాధి హామీ పనులకు రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాల్సింది పోయి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని దావూద్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు కార్మికులకు కనీస వేతనాల పెంపుదల కోసం గాని. ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గాని ఈ బడ్జెట్లో ఎలాంటి ప్రతిపాదనలు లేవుగాక లేవు గాని యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోడ్స్ ను అమలు జరపాలని సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదిస్తూ ఎన్నో పోరాటాలు మరియు అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచాలని పెట్టుబడిదారులు పదేపదే తహతహలాడుతున్నారని వెంటనే ప్రభుత్వం తమ సమితి తల్లి ప్రేమ విధానాన్ని విడనాడాలని ప్రభుత్వాన్ని దావూద్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల జిల్లా ,మండల నాయకులు ఎండి యాకూబ్. బండారి నరసింహులు. బోట కృష్ణ. నాయిని కృష్ణ. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కే బాలు. డివిజన్ కమిటీ నెంబర్ గణేష్ .మండల అధ్యక్షుడు ధనుష్. తెలంగాణ ఆదివాసి గిరిజన సంగం ఎట్టి చలపతి తదితరులు పాల్గొన్నారు.



## 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించింది

### కల నెరవేర్చిన సీఎం,మంత్రులు,ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు

### ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్. చేపూరి చిరంజీవి

స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి 6,మేజర్ న్యూస్(సూర్య):ఎస్సీ వర్గీకరణ కోసంగత 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట కలను నెరవేర్చుతూ అసంబ్లీలో బిల్లును ఆమోదింప జేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్.చేపూరి చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.గురువారం చిరంజీవి మాట్లాడుతూ వర్గీకరణ అంశంలో ముందుకెళ్లాడనికి మొదటి నుంచి అండగా నిలిచి తమ పూర్తి సహకారం అందించిన మంత్రి దామోదర రాజ నర్సింహ,మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేకడియం శ్రీహ రిలకు ధన్యవాదాలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుంచి దండోర ఉద్యమాన్ని ఎత్తుకున్నారన్నారు.గత ప్రభుత్వాలు మాటలు మాత్రమే చెప్పాయని చేతలు లేవని మాదిగలను ఓటు బ్యాంకు కొరకే వదుకున్నా యన్నారు.భవిష్యత్తులో మాదిగలను ఆర్థికంగా,రాజకీయంగా,విద్యాపరంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో ముందుంటామని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి మాదిగలకు న్యాయం చేయాలనే సంకల్పంతో వర్గీక్షరణ చేయడం సంతోషకరమన్నారు.మాదిగ జాతికి అభినవ అంబేద్కరైనా సీఎం రేవంత్ రెడ్డికి మాదిగలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలియజేశారు.

# దశాబ్దాల కళను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది

### ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### మింగుడు పడని ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మొద్దు

### పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ఎందుకు చేయలేదు


### వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు

### ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు




వర్ధన్నపేట, 06 ఫిబ్రవరి (మేజర్ న్యూస్ సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దమ్మున్న నాయకుడని అందుకోసమే ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,బీసీ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బీసీలకు న్యాయం చేశాడని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు స్పష్టం చేశారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న వారు విలేకరులతో మాట్లాడారు.దశాబ్దాల కాలంగా ఎంతో జటిలమైన ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల డిమాండ్ ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలోనే నెరవేర్చి దానిని ప్రజల ముందుకు తీసుకువచ్చి పార్టీ విధానాలను తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి దమ్మున్న నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు దామోదర రాజనర్సింహ,ఉత్తంకుమార్ రెడ్డి నేతృత్వంలో వేసిన సబ్ కమిటీల ద్వారా సాధ్యమైనంత త్వరగా నివేదికలను తెప్పించుకొని సమస్య పరిష్కారానికి దారి చూపారని తెలిపారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎస్సీల వర్గీకరణపై ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో పార్టీలు ఎస్సీల ఓట్లను దండుకున్నాయి తప్ప న్యాయం చేయలేకపోయారని గుర్తు చేశారు.కానీ సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపిన గంటలోనే అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ పట్ల తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని ఆనాడే ప్రకటించారు.దీనిలో భాగంగా సాధ్యాసాధ్యాలను ఆలోచించి కమిషన్ ఆధ్వర్యంలో ఒక రిపోర్టును తయారుచేసి ఇటీవల దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి వర్గీకరణ పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని స్పష్టం చేశారని తెలిపారు.ఇక బీసీలకు రిజర్వేషన్ పెంచాలనే ఆలోచనపై బీసీల కుల గణనపై దేశవ్యాప్తంగా ఉన్న డిమాండ్ ను మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రం నుండే ప్రారంభించిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కుల గణన పట్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారులతో క్షుణ్ణంగా వివరాలు తెప్పించుకొని సర్వే చేసి పారదర్శకంగా బీసీ కులగణనను చేశారన్నారు.ఈ నేపథ్యంలో వారి వివరాలను సైతం అసెంబ్లీలో ప్రవేశపెట్టి వివిధ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా బలహీన సామాజిక వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎలా అండగా ఉంటుందో చూపించారని వివరించారు.కొన్ని పార్టీలు తమ ఉనికి పోతుందనే ఆలోచనతో ఇన్నేళ్ల కాలంలో వారు చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ చేస్తుండడంతో ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.పదేండ్ల కాలంలో మాజీ సీఎం కేసీఆర్ బీసీ కుల గణన పట్ల ఏనాడు మాట్లాడలేదని కానీ సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ నేతృత్వంలో వారి కలను సాకారం చేస్తున్నాడని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలుపరుస్తుందని,రైతులకు కూడా రైతు భరోసాను జిల్లాల వారీగా ఎకరం వ్యవసాయ భూమి ఉన్న వారందరికీ వేసారని తెలిపారు.ఇలా ఒక్కొక్కటిగా ఇన్నేండ్ల కాలంలో ఏ పార్టీలు చేయని పేద ప్రజల కోసం అండగా నిలిచే పథకాలను తీసుకురావడంతో పాటు ఆ విధంగా అడుగులు ముందుకు పడుతున్నాయని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించి ఎన్నికల్లో పోటీ చేయిస్తామని అసెంబ్లీ సాక్షిగా బల్లగుద్ది చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురుగా నిలబడే సత్తా ప్రతిపక్షాలకు లేదని తెలిపారు.పిచ్చికూతలు కూస్తున్న ఇతర పార్టీ నేతలు ఆ పార్టీ అధినేతలు బీసీల పట్ల వారి చిత్తశుద్ధిని నిరూపించుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టి చూపెట్టాలని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు మహ్మద్ అఫ్సర్,వడ్లకొండ ఎల్లగౌడ్,చిదురాల ఎల్లగౌడ్, మహ్మద్ అన్వర్,కొండేటి బాలకృష్ణ,మంజూరు, పెద్దూరి ప్రభాకర్,బాబా ఖాదర్ వలి,సోహెల్,ఎర్ర శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వర క్షేత్రం జిగేల్

కాళేశ్వరం ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో జరిగే మహా కుంభాభిషేకం మహోత్సవాలకు ప్రముఖ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం సిద్ధమైంది. రంగు రంగుల విద్యుత్ వెలుగులతో జిగేల్ మంటుంది. 1982 లో కాళేశ్వర ఆలయానికి జీర్ణోద్ధరణ జరగగా దాదాపు 42 సంవత్సరాల తర్వాత జరిగే ఈ మహా ఘట్టాన్ని అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మహా కుంభాభిషేకం మహోత్సవాలు మన తెలంగాణ రాష్ట్రంలో జరిగే మొదటి కార్యక్రమం కాబట్టి ఛత్తీస్గఢ్ మహారాష్ట్ర వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్నారు. భక్తులు మెచ్చేలా ఆలయ అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు.

## వెంకట్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా



పరకాల, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య , పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చల్లా వెంట పరకాల మున్సిపాలిటీ నాయకులు, పరకాల, నడికూడ మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పేదలు మధ్య తరగతి ప్రజలు

# ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్



### కేంద్ర బడ్జెట్ నభూతో నభవిష్యత్

### నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

పరకాల, ఫిబ్రవరి 06: పేదలు, మధ్య తరగతి ప్రజలు , ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ అని బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ అన్నారు. గురువారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల నిరంజన్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ నభూతో నభవిష్యత్ అన్నారు. పేద మధ్య తరగతి వారి కోసమే చేసిన బడ్జెట్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. 12 లక్షల ఆదాయ పన్ను పరి మితి విధించడం శుభపరిణామం అన్నారు. వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిన రైతు పక్షపాతి నరేంద్ర మోడీ అని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అని కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా చెప్పుకుంటున్నారని చెప్పారు. మామునూరు ఎయిర్ పోర్ట్ , కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ చొరవేనని తెలిపారు. అయుష్మాన్ భారత్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ లో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో



కాసగాని రాజ్ కుమార్, కాచంగురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్, మాజీ కౌన్సిలర్లు ఆర్ పి జయంత్ లాల్, బెజ్జం కి పూర్ణచారి , ఎర్రం రామన్న, సంఘ పురుషోత్తం, కుక్కల విజయ్, నరేష్, భాస్కరాచారి, బండి రవి, వీర్ల సమ్మయ్య, నాగెల్లి రంజిత్ , పాలకుర్తి తిరుపతి , కానుగుల గోపినాథ్ , దుబాసి కృష్ణ ప్రసాద్, సంగీత, మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటమిని సమానంగా స్వీకరించాలి

### మరో గెలుపుకు ప్రయత్నించాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

### జిల్లాలో ముగిసిన పోలీస్ క్రీడలు

### క్రికెట్ పోటీల్లో విన్నర్ గా భూపాలపల్లి రన్నర్ గా మొగుళ్ళపల్లి జట్లు

### జిల్లాలో ఘనంగా ముగిసిన పోలీస్ క్రీడలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య: క్రీడల్లో గెలుపు, ఓటమిని సమానంగా స్వీకరించాలనిమరో గెలుపుకు ప్రయత్నించా



లని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు.జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలు ఘనంగా ముగిశాయి. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు క్రీడలు జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్, నాలుగు రోజులపాటు జరిగాయి. ఈ క్రీడల్లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ఎస్పీ కిరణ్ ఖరే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూపాలపల్లి సబ్ డివిజన్, జిల్లా పోలీసు కార్యాలయ వింగ్




పోటీలను ప్రారంభించి,ఎస్పీ పాల్గొని, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. క్రికెట్ పోటీల్లో భూపాలపల్లి జట్టు విజేతగా నిలవగా, మొగుళ్ళపల్లి జట్టు రన్నరప్ గా నిలిచింది. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే క్రీడల సక్సెస్ కృషి చేసిన పోలీసు అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లకు, వివిధ శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, రామచంద్రరావు మల్లేష్, వెంకటేశ్వరరావు, నగేష్, కిరణ్ రత్నం శ్రీకాంత్ జిల్లాలోని జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారు పేరు 15 వార్డు



**50 లక్షలతో సిసి రోడ్లు పూర్తి**

**40లక్షలతో డ్రైనేజి, సిసి రోడ్లు**

**అనునిత్యం జనంలో ఉంటూ**

**వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి**

**అభివృద్ధిలో 15వ వార్డును**

**మొదటి స్థానంలో నిలబెట్టాం**

**పరకాల మున్సిపల్ 15 వార్డు మాజీ కౌన్సిలర్**

**చందపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి**





పకకాల , ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని 15 వార్డు అభివృద్ధి కి మారు పేరు గా నిలిచింది. స్థానిక వార్డు మా జీ కౌన్సిలర్ చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధిలో పరకాల పట్టణంలోని 15 వార్డును ముందు వరుసలో నిలబెట్టడమే కాకుండా మొట్ట మొదటగా సిసి రోడ్ల ను , డ్రైనేజి పనులను చేసిన ఘనత చేజిక్కించుకున్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అశీర్వాదంతో వాణి బుక్ సెంటర్ నుండి ప్రభుత్వ హాస్పిటల్ వరకు 50 లక్షలతో సిసి రోడ్లను పూర్తి చేశారు. 40 లక్షల మున్సిపాలిటీ నిధుల తో సిపిఐ మార్కండేయ కాలనీలో సైడ్ డ్రైనేజ్ , చందుపట్ల రజక వాడ లో డ్రైనేజి , సిసి రోడ్ల ను పనులు కూడా పూర్తి చేసి వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారు. ఏ సంక్షేమ పథకం వచ్చిన తన వార్డు ప్రజలకు రావాలని కృషి చేసి ప్రతి పథకంలో తన వార్డు ప్రజలకు ఇప్పించిన ఘనత సుజాత సాయి తిరుపతి రెడ్డికే దక్కుతుంది. 15వ వార్డులో ముఖ్యమైన వ్యాపార సముదాయాలు ఉండగా వారికి సమస్యలు లేకుండా వ్యాపారాలు సజావుగా సాగేందుకు కృషి చేశారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రతి గల్లీలో 10 లక్షల నాన్ ప్లానింగ్ 3 లక్షల 50 వేలు జనరల్ ఫండ్, 2012 నుండి 2016 మార్కండేయ గల్లి నుండి సిపిఐ గల్లీ వరకు 9లక్షల 50 వేలు 14 వ ఫైనాన్స్ నిధులతో డ్రైనేజ్ పనులు చేపట్టినట్లు తెలిపారు. వార్డు సమస్యలను పరిష్కరిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారు ఆదరాభిమానాలను పొందుతున్నారు.

అది కాకుండా వార్డులో కలియ తిరుగుతూ ప్రజల కష్టసుఖాల్లో భాగం పంచుకున్నారు. వార్డుల్లో సమస్య ఉంటే తక్షణమే అక్కడికి వచ్చి సమస్య పరిష్కారంలో పాలుపంచుకున్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన వారికి, ప్రమాదంలో గాయపడి అనారోగ్యం పాలైన వారికి ఆర్థిక సహాయం చేశారు. క్రీడాకారులకు చేతనైన సహాయం చేశారు. ప్రజలకు సేవ చేయడం ముఖ్యమని భావించే చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి వార్డు, ప్రజలు అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అంటారు. పరకాల పట్టణంలో తెలంగాణ మలి దశ ఉద్యమంలో ముఖ్యులలో ఒకరిగా సాయి తిరుపతి రెడ్డి ఉండి 2002 లో ఎంపిటిసి గా అత్యధిక మెజారిటితో గెలుపొందారు. అప్పటి నుండి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగతూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్య అనుచరులుగా ఉండి బీఆర్ఎస్ పార్టీ అభి వృద్ధికి పాటు పడుతున్నారు.









## డిజిటల్ పంటనమోదు పరిశీలించిన ఏడిఏ శ్రీనివాసరావు



నెల్లికుదురు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఆలేరు రెవెన్యూగ్రామ శివారులో నిర్వహిస్తున్న డిజిటల్ పంట నమోదును గురువారంజిల్లాసహాయవ్యవసాయ సంచాలకులు ఏ శ్రీనివాసరావు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులను క్లస్టర్ పరిధిలోని రెవెన్యూ గ్రామాలలో యాసంగి పంటకాలం 2024బి25కుసంబంధించిన వివరాలనుసంబంధిత రైతులనుఅడిగిపంటల నమోదుపోర్టల్ వివరాలను ఆన్లైన్ చేయాలని సూచించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి యాస్మిన్,ఏఈఓ మణికంఠ రైతులు తదితరులు ఉన్నారు.

## టి పి సి సి అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన కాసం రంజిత్ రెడ్డి



నెల్లికుదురు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసం రంజిత్ రెడ్డిమహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ తో కలిసి గురువారం హైదరాబాదులోటిపిసిసి అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిశాలువా కప్పి సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూమండల ప్రజలఅభివృద్ధి కొరకుచేసే పనులలో తమ సహకారం ఉండాలని కోరడంతో వారుసానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



కేసముద్రం ఫిబ్రవరి 6: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షు లు గోపాల వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శిం చి, ఓదార్చారు. పరామర్శించిన వారిలో భరత్ చందర్ రెడ్డి వెంట జిల్లా నాయకులు దేవరం ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మార్కెట్ డైరెక్టర్లు మహమ్మద్ అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి , మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, బానోత్ బాలు నాయక్, ఎడునూతుల విజేందర్ రెడ్డి,జూకంటి కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, గోపాల శ్రీనివాసరెడ్డి, గోపాల మల్లారెడ్డి,మన్మధ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

### ఏఐఎస్ఎఫ్ 2025 డైరీని ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాస్ రావు



వరంగల్ టౌన్ ,ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య,దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. వరంగల్ శివనగర్ లోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 2025వ సంవత్సర డైరీని ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు తక్కలపల్లి శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తక్కలపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 1936 ఆగస్టు 12న ఆవిర్భావించిన భారత దేశంలోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకై ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతుందని, అదేవిధంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తూ సమ సమాజాన్ని స్థాపించడం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ 2025వ సంవత్సర డైరీని రూపొందించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, రమేశ్ కుమార్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

### మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య):త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని వెంకట సాయి గార్డెన్ లో గురువారం నిర్వహించిన మండల కార్యకర్తల, నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకొని అండగా నిలవాలన్నారు. మండలంలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ జెడ్పిటిసి రవీందర్, మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, మండల అధ్యక్షుడు సురేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ కులగణన పై ప్రజల్లో అనేక సందేహాలు

### కార్పొరేట్ కంపెనీల కనుసన్నల్లో ప్రభుత్వ రంగ సంస్థలు మోడీ హయాంలో రూ.1 లక్ష 94 వేల అప్పుల్లో భారత్ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్రంలో చేపట్టిన బీసీ జనగణన లెక్కల్లో ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని, ప్రభుత్వం వాటిపై స్పష్టత ఇవ్వాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం కొత్తకొండ ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్త తల్లి మణెమ్మ ఇటీవల మరణించగా, ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కార్పొరేట్ కంపెనీల కనుసన్నల్లో ప్రభుత్వ రంగ సంస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. నరేంద్ర మోడీ హయాంలో భారతదేశం రూ.1 లక్ష 94 వేల అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. ప్రజల సంక్షేమం మరచి, దేశ ఆర్థిక వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకుని పూర్తిగా రాజకీయ అంతర్గతంగా ప్రేరేపిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటుపరం చేస్తూ కుట్ర పన్నుతున్నారని, ఇది దేశ అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బ్రతికించేందుకు ప్రజాస్వామ్యవాదులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులపై ప్రజల అపోహలను దూరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదర్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, కొంగర రామచంద్రారెడ్డి, ఆదరి రమేష్, సంజీవరెడ్డి, కుమారస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలను భవిత కేంద్రానికి పంపించాలి



### కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య):ప్రత్యేక అవసరాల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, భవిత కేంద్రాలకు పంపించాలని కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తల్లిదండ్రులను కోరారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు రాస్తున్న ప్రత్యేక పరీక్షను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల భవిత కేంద్రంలో ప్రతి గురువారం ప్రభుత్వం అందచేస్తున్న ఫిజియోథెరపీ, ట్రాన్స్ పోర్ట్, వినికిడి పరికరాలతో ఇంటి వద్దనే విద్య వంటి వివిధ సేవలు పొందగలరని వివరించారు. అనంతరం భవిత కేంద్రంలో ప్రత్యేక విద్య, ఫిజియోథెరపీ సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో మండల విద్యాధికారి సునీత రాణి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బండజోలం తప్పనిసరి





### మరిపెడ వైద్యాధికారి డా. గుగులోతు రవినాయక్

మరిపెడ,ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్(సూర్య):పిల్లలు, పెద్దల్లో నులి పురుగుల నివారణకు ఆల్బండజోలం మాత్రలు తప్పనిసరిగా వాడాలని మరిపెడ పీహెచ్ సీ వైద్యాధికారి డా.గుగులోతు రవి నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 వ తారీకు న జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవం లో భాగంగా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పై మండల స్థాయి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ మరిపెడ మండలం పరిధిలో 1-19 సంవత్సరాలు ఉన్నా 20893 మంది పిల్లలకు ఆల్బండాజోలం మాత్రలు ఫిబ్రవరి 10 వ తేదీ నుంచి వేస్తున్నట్లు తెలిపారు. నులిపురుగులు ఉన్న పిల్లలు తరుచుగా కడుపు నొప్పి చెప్పడం,ఆకలి మందగించడం,చదువు పై శ్రద్ధ తగ్గడం,రక్త హీనత, బరువు తగ్గడం,ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమూర్తి, ఎంపీడీఓ కనకదుర్గ,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ అనిత దేవి,ఎంపీవో సోమ్లాల్, మండలం లో ఉన్న ప్రధానోపాధ్యాయులు, టీచర్స్,హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ,పద్మ,లక్ష్మి,ఆచార్యలు, అంగన్వాడీ సూపర్ వైజర్, కార్యదర్శులు,ఆశాలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి విద్యార్థికి తీవ్ర గాయాలు..

## పరిస్థితి విషమం..

## వరంగల్ లోని ఆసుపత్రికి తరలింపు...





కేసముద్రం,ఫిబ్రవరి 6: ప్రమాదవశాత్తు ఓ విద్యార్థి రైలు నుండి జారిపడగా తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఇంటికన్నె రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే.. హనుమకొండ మండలం పరకాల కు చెందిన కోగిల అరవింద్ అనే విద్యార్థి ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కాలేజీ నందు డి ఫార్మసీ చదువుతున్నాడు.బాధి తుడు అరవింద్ గురువారం ఉదయం శాతవాహన ఎక్స్ ప్రెస్ రైలులో ఖమ్మం నుండి వరంగల్ కు ప్రయాణం చేస్తున్న క్రమంలో మార్గ మధ్యలో ఇంటికన్నె రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు రైలు నుండి జారీ కిందపడ్డాడు. తీవ్ర గాయాలైన అరవింద్ ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు జిల్లాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా బంజారో సాంస్కృతిక సమ్మేళనం

**- బంజారుల వేషధారణలతో అలరించిన బంజార ఉపాధ్యాయినీలు**

**- ఆకట్టుకున్న బంజారుల సంప్రదాయ దుస్తుల స్టాల్**

**- తీజ్,బోగ్ బండారో పండుగల**



మరిపెడ,ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ సంస్కృతిలో బంజారుల పాత్ర అత్యంత విశేషమైందని,బంజారులు ప్రకతితో అత్యధికంగా మిళితమై ఉంటారని పంట పొలాలు,పశు సంపదను అత్యంత ప్రేమగా చూస్తారని స్టేట్ జెండర్కో ఆర్డినేటర్ హజారి శీరిష అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో జిల్లా సమగ్ర విద్య శాఖ, స్థానిక సీతారంపు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో బంజారుల రాష్ట్ర సాంస్కృతిక సమ్మేళన కార్యాక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.రెండురోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో 18 పాఠశాలకు చెందిన విద్యార్థులు,బంజార ఉపాధ్యాయ బృందం,అదే విధంగా వివిధ రంగాలకు చెందిన గిరిజన అధికారులు భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా ఆడిటోరియంలో బంజారుల పండుగ అయిన తీజ్ పండుగ గురించి,వారి జీవన శైలి గురించి సంప్రదాయ దుస్తులు ధరించి అద్భుతంగా వివరించారు. ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కల్చరల్ పోటీలు స్వేక్టేటర్లను కట్టిపడేయగా,గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.వివిధ వృత్తుల్లో ఉన్న బంజారులు అంతా కలిసి సంతోషంగా వారి సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు.సభాధ్యక్షుడు ఎం. రామచంద్రు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ కో ఆర్డినేటర్ గుండ్ల విజయ కుమారి,జిల్లా సైన్స్ ఆఫీసర్ అప్పారావు, మండల రెవెన్యూ అధికారి సైదులు,మండల విధ్యాశాఖ అధికారిణి జి.అనితా దేవి,

## వినతి పత్రం అందజేత




కేసముద్రం, ఫిబ్రవరి 6: కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న హమాలీ ,కూలీ, దడు వాయి,యాడ్ క్లీనింగ్ బండ్ల హమాలీలకు 2024 సంవత్సరానికి సంబంధిం చిన బట్టలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రాము ఆధ్వర్యంలో గురువారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు వినతిపత్రం అందజేశారు.అనంతరం హమాలీ యూనియన్ అధ్యక్షులు మిట్టగడుపుల వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రాము మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యతిరేకంగా, పెట్టుబడి దారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. అసంఘటి త రంగ కార్మికుల సమగ్ర చట్టం కోసం,హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు తేజా వత్ శోభన్, బొమ్మగాని వెంకన్న,బండి రాజు, ఉదరి వీరయ్య, కాసు సూరయ్య, నానబాల దూడయ్య, పీర్నాకీ శీను, ముత్యాల ఉపేందర్, జాటోత్ మంజుల,తార,ఈరమ్మ, హేమి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటి యాదగిరి మరణం పార్టీకి తీరని లోటు



తొర్రూర్ ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి పీడిత ప్రజల కోసం జీవితాంతం పోరాటం చేసిన కర్నాటి యాదగిరి పీడిత ప్రజల పక్షపాతని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిఅన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు, నిజాంబాద్ జిల్లా కార్యదర్శి కర్నాటి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఆయన స్మరించుకుంటూ ఆయన సంతాప సభలు రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 4 నుండి 10 వరకు గ్రామ గ్రామ గ్రామాన జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట కమిటీ పిలుపునిచ్చింది. పిలుపులో భాగంగా తొర్రూరు మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలు తల్లి నివాళులర్పించడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా సంస్థ నారాయణపురం మండలంలో జన్మించిన యాదగిరి ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి విప్లవొద్యమ నిర్మాణం కోసం నిజామాబాద్ జిల్లా సుదీర్ఘకాలం పనిచేశారని అన్నారు. బీడీ వర్కర్స్ యూనియన్ నిర్మాణం కోసం, సిరిసిల్ల ప్రాంతంలో గ్రామాలలో దళితులపై జరుగుతున్న కుల వివక్షత వ్యతిరేకంగా నిర్మాణాత్మక పోరాటాలు కొనసాగించాడని కొనియాడారు. ప్రజాపంద అగ్ర నాయకుడు కామ్రేడ్ డీవీకే తో కలిసి ఉత్తర తెలంగాణ విప్లవద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడని అన్నారు. ఆర్మూరు ప్రాంత రైతాంగ పోరాటంలో ముందుండి నాయకత్వం వహించాడని అన్నారు. ఈ క్రమంలో అక్రమ కేసులు తీవ్ర నిర్బంధం జైలు జీవితం రహస్య జీవితం అనుభవించాడని అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చటానికి లేబర్ కోట్లు తీసుకొచ్చిందని, రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీని విస్మరించిందని నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూస్తా అధిక ధరలను తగ్గిస్తామని ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఐక్యంగా పోరా పోరాటం చేయాల్సిన నేటి తరుణంలో యాదగిరి లాంటి అపార అనుభవం ఉన్న నాయకుడు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గంటకో మాట పూటకోతిరు వివరిస్తూ ఇచ్చిన 421 హామీలను అమలు చేయలేక అబద్దాలతో కాలం వెలదీస్తుందని ఆరోపించారు. యాదగిరి ఆశయాలను ముందుకు తీసుకుపోవటానికి పీడిత ప్రజలు ఐక్యం కావాలని రవి కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ పీడిత ప్రజలను ఐక్యం చేసి వర్గ పోరాటాలను తీవ్రతరం చేయటమే అమరులకు మనం ఇచ్చిన నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఫిబ్రవరి 17న నిజామాబాద్ లో జరుగు రాష్ట్ర సంతాప సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి సిగ్గేమ్ యాకయ్య, నెల్లికుదురు సంయుక్త మండలాల కార్యదర్శి జక్కుల యాకయ్య తోపాటు తోట రవీందర్, అర్వపల్లి వెంకన్న, పాడియా బీకు, మాచర్ల మురళి, గుండాల సోమ నరసయ్య, శ్రీరాములు,సోమయ్య వెంకటయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## కరపత్రాలు ఆవిష్కరణ



కేసముద్రం,ఫిబ్రవరి 6: హైదరాబాద్,బాగ్ లింగంపల్లి లోని ఓంకార్ భవన్ లో ఫిబ్రవరి 16న జరిగే సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీ కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి కామ్రేడ్ కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు.అనంత రం కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను వెంటనే అమలుపర చాలని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన, నేటి కాంగ్రెస్ పార్టీ పాలన దొందు దొందే అన్నారు.రాష్ట్ర సదస్సుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్కే మౌలానా, పానుగంటి సందీప్, లక్కాకుల మల్లయ్య ,బానోతు సురాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి



శాయంపేట, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి దశదినకర్మకు గురువారం మాజీ జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి నందం,నాయకులు పసుల ప్రవీణ్, గాజె రాజేందర్, దాసి శ్రావణ్ కుమార్, కరణ్ బాబు, గజ్జి రాజు, పోతుగంటి సుభాష్, మామిడి భాస్కర్, శంకర్, పసునూటి రాజయ్య, సాంబయ్య, కర్రు రవి, నాగార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



శాయంపేట, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండలంలోని సింగారం గ్రామానికి చెందిన తోట చిన్న ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిగా ఆమె కుటుంబాన్ని గురువారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రమీల మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సిఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రొఫెసర్ దయాకర్



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి6 మేజర్ న్యూస్(సూర్య)రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బిసీ కుల గణన,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ నివేదికలను శాసనసభ లో ఆమోదింపచేయడం చారిత్రాత్మకం, సాహసోపేతం అని టీపీసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్ అన్నారు. బీసీ కుల గణన,ఎస్సీ వర్గీకరణ నివేదిక లను శాసనసభలో చర్చించి, వాటిని ఆమోదింపజేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రొఫెసర్ గాదె దయాకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# స్థలం కోసం బెదిరింపులు





### ముప్పై ఏండ్లకు పైగా జీవనం సాగిస్తున్న సంచార జీవులు

### స్థలం పై కన్నేసిన ప్రైవేటు వ్యక్తులు

### పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన స్థల వివాదం

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి6 మేజర్ న్యూస్(సూర్య)ఏలాంటి వెనుక ముందు ఆసరాలేని నాలుగు కుటుంబాలు 30 ఏండ్లకు పైగా ఓ స్థలంలో జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాలను కొంత మంది ప్రైవేటు వ్యక్తులు భయభ్రాంతులకు గురిచేసి స్థలాన్ని కాజేసే పనిలో పడ్డారని స్థానికులు తెలిపారు.ఆ నిర్వాసితుల కు అండగా గ్రామంలోని కొంత మంది వ్యక్తులు నిలబడ్డారని తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం 14 వ డివిజన్ ఎస్సార్ నగర్ ప్రాంతంలో పిట్టలు పట్టుకోవడం,కోతులను ఆడిపించుకోవడం వారి పని అని దానితోనే వారి జీవనం సాగిస్తారని తెలిపారు.వీరు 30 ఏళ్ల క్రితం ఎస్సార్ నగర్ ప్రాంతంలోని ఖాళీ స్థలంలో గుడిసె వేసుకొని జీవనం సాగిస్తున్న వీరు నాలుగు కుటుంబాలు కలిపి దాదాపు 20 మంది సభ్యులు ఉంటారని తెలిపారు.గతంలో కూడా ఇలాగే కొంతమంది వ్యక్తులు స్థల కోసం వారి పైన దాడి చేశారని తెలిపారు. కానీ ఆ స్థలం ఎవరిది కాదని అది ప్రభుత్వ స్థలమని స్థానికులు అంటున్నారు. ఇప్పుడు కొంతమంది వ్యక్తులు స్థలం మాదని పేపర్లు తెచ్చి మళ్ళీ గుడిసెలను పీకి వేసి వారిని బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు.ఎస్సాఅర్ నగర్ ను గ్రామం వారు,పలు పార్టీల నాయకులు భూ నిర్వాసితులకు అండగా ఉండి మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పలువురు కలిసి జీవనం సాగిస్తున్న భవాని రుక్కమ్మ ను బెదిరించిన ప్రభాకర్ రెడ్డి,కిరణ్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు ఆ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్న వారి పై తహసీల్దార్ కు,స్థానిక సీఐ కి విషయాన్ని తెలియపరిచి బాధితురాలికి వెంటనే వారి నుండి రక్షణ కల్పించి,ఆ స్థలంలో ఉండేలా చేయాలని కోరారు.ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు స్థలం అని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# దళిత బిడ్డ నాగయ్య మృతికి కాంగ్రెస్ పార్టీ కారణం





### సంక్షేమ పథకాల ఆశా చూపి పేదల ప్రాణాలు తీస్తున్న రేవంత్ సర్కార్

### నాగయ్య కుటుంబాన్ని ఎంజీఎం మార్చురీ వద్ద పరామర్శ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి6 మేజర్ న్యూస్(సూర్య)లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదని గ్రామసభలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ములుగు జిల్లా, బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య (నాగేశ్వర్ రావు)ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అన్నారు.గత పది రోజులుగా ఎంఎస్ఆర్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న నాగయ్య గురువారం మరణించారు.ఎంజీఎం పోస్టుమార్టం లో ఉన్న వారి పార్థీవ దేహాన్ని సందర్శించి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు అన్యాయం చేశారని, తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతు పురుగుల మందు తాగిన నాగయ్య మరణానికి ప్రభుత్వమే కారణం అన్నారు.ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య.ఉన్నదాంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవితం గడుపుతున్న నాగయ్య కుటుంబంలో గ్రామ సభల పేరిట నిప్పులు పోసింది కాంగ్రెస్ ప్రభుత్వం.భర్తను, తండ్రిని కోల్పోయి కన్నీరు మున్నీరు అవుతున్న భార్య, ముగ్గురు ఆడబిడ్డలను ఎవరు ఆదుకోవాలి. పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితా విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేపింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.రోడ్డున పడ్డ నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ. 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రజలారా ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదాం.హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందాం.బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

## అమ్మ జాగ్రత్త...- అమ్మను జాగ్రత్త చూసుకో తాజ్

### - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్



మరిపెడ,ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ తల్లి షేక్ హసీనా బేగం గత కొంతకాలంగా గుండె సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యులు చికిత్స చేసి హార్ట్ లో రెండు స్టన్స్ వేయడం విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ రాత్రి నిమ్స్ లో చికిత్స పొందుతున్న హసీనా బేగం కు ఆత్మీయంగా పరామర్శించారు.అమ్మ జాగ్రత్త.... అమ్మను జాగ్రత్త చూసుకో తాజ్ మా టైం సే దవాలేనా సబ్ టీక్ హెూజాయోగా అని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు. సమయానికి తగు పౌష్టికాహారం తీసుకుంటూ డాక్టర్ సూచన విధంగా మందులు తీసుకోవాలని వారు అన్నారు

# భీమదేవరపల్లిలో 'ఇందిరమ్మ' ఇల్లు నమూన నిర్మాణం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య):ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం మోడల్ హౌస్ ను సిద్ధం చేసేందుకు శ్రీకారం చుట్టింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రూ.5 లక్షలతో ఇందిరమ్మ నమూనా ఇంటికి ఎంపీడీవో వీరేశం, హౌసింగ్ డి ఈ భూక్య సిద్ధార్థ్ నాయక్ గురువారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హౌసింగ్ డి ఈ మాట్లాడుతూ ఇందిరమ్మ నమూనా ఇంటిని నెల రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు మండలంలో నమూనా ఇంటిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇదే నమూనాలో ఇంటిని నిర్మించుకోవాలని నిబంధన ఏదీ లేదని అన్నారు. రూ.5 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేయవచ్చని తెలిపారు.400 చదరపు అడుగుల్లో హాల్, కిచెన్, అటాచ్డ్ బాత్రూం తో బెడ్ రూమ్ ను నిర్మించనున్నట్లు చెప్పారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల





గూడూరు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు,మచ్చర్ల ,అప్పరాజుపల్లి గ్రామాలలోని ఎరువుల దుకాణాలను గురువారం రోజున జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఎరువుల దుకాణదారులతో మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారి దగ్గరికి వెళ్లి అప్డేట్ చేయించాలని ,ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని ఎరువుల షాప్ డీలర్లకు సూచించారు. అనంతరం మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో డిజిటల్ క్రాఫ్ సర్వేను పర్యవేక్షించారు .హైదరాబాదులో కిసాన్ అగ్రి షో ఫిబ్రవరి 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఉందని ఆసక్తిగల రైతులు ఎవరైనా వెళ్లి పాల్గొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ లో నాటు సారాయి కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

**600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

**20 లీటర్ల నాటుసారా స్వాధీనం**

**.ముగ్గురిపై కేసు నమోదు**

**ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి**



గూడూరు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య ) నాటు సారాయి కేంద్రాలపై దాడి చేసి 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి తెలిపారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐఎన్ బిక్షపతి విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంటు శ్రీ వి బి కమలహాసన్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ అంజన్ రావు ల ఆదేశాల మేరకు గూడూరు ఎక్సైజ్ ఎస్సై ఎస్ రాజేశ్వరి కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఇనుగుర్తి మండలంలోని లాలు తండాలో శివరామ్ తండాలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై ఉమ్మడిగా దాడులు చేయడం జరిగిందని . ఈ దాడులలో 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారాయిని, 20 కిలోల బెల్లం, 2 కిలోల పటిక స్వాధీనం చేసుకుని లాలు తండా కు చెందిన ముగ్గురుపై కేసు నమోదు చేయడం జరిగిందని. అనంతరం ఎస్సై గార్లు లాలు తండావాసులకు నాటు సారాయి దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన, రవాణా చేసిన, అమ్మిన అలాగే నాటు సారాయికి నల్ల బెల్లం అమ్మిన, రవాణా చేసిన మారిన చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించబడతారని అలాగే గంజాయి, డ్రగ్స్ లాంటి వాటి వలన యువత చెడిపోవద్దని మంచిగా చదువుకొని సన్మార్గంలో నడవాలని సూచించారుఈ దాడులలో గూడూరు ఎక్సైజ్ ఎస్ఐ శ్రీమతి ఎస్ రాజేశ్వరి సిబ్బంది కేసముద్రం ఎస్ఐ శ్రీ మురళీధర్ రాజు సిబ్బంది పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు.

# విద్యార్థులు విలాసాల వైపు కాకుండావిజ్ఞానం వైపు దృష్టి సారించాలి



**-ఎస్సై రమేష్ బాబు**

నెల్లికుదురు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు విలాసాల వైపు కాకుండావిజ్ఞానం వైపు దృష్టి పెట్టి లక్ష్యం సాధించాలనిఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలలోప్రిన్సిపల్ ఉపేందర్ రావ్ ఆధ్వర్యంలోపదవ తరగతి విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యార్థులకుఎస్సై రమేష్ బాబు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలంటూ అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులుచెడుమార్గాలవైపుమొగ్గుచూపుతున్నట్లు తమకు సమాచారం ఉందని,విద్యార్థులు కేవలం చదువువైపేదృష్టి పెట్టాలని,వారి భవిష్యత్తునుసరైన మార్గంలో నిలపడానికితాము వ్యూహాత్మకంగావ్యవహరిస్తున్నామని అన్నారు.విద్యార్థులుఅనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనిఉన్నత శిఖరాలను అధిరోహించాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**కేజీకేఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాములు**



దంతాలపల్లి ఫిబ్రవరి 6 (సూర్య న్యూస్): దంతాలపల్లి మండల కేంద్రంలో గురువారం కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి తండా రాములు గౌడ నాయకులతో కలిసి కేజీకేఎస్ క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం మారుతున్న పరిస్థితులకు కాలానుగుణంగా గీత వృత్తిలో మార్పులు తీసుకు రావాలని,గీత కార్మికులకు సేఫ్టీ మోకులు,ద్విచక్ర వాహనాలను తదితర సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. రాష్ట్ర కమిటీ నాయకుల పిలుపు మేరకు కల్లు గీత కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుక పోవడానికి ఈనెల 19 మండల స్థాయిలో భారీ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి కల్లుగీత కార్మికులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. గుండగాని లింగయ్య,కొత్త అంతయ్య,కొత్త కొమురెల్లి,చీకటి ఉప్పలయ్య,పొడిశెట్టి వెంకటనారాయణ,రేసు బిక్షం,బుర్ర ముత్తు,శ్రీను,శ్రీరాములు,రాములు,చెల్లగొని వీరయ్య,అవిలయ్య,బుర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# షకీల్ భాయ్ కు సలాం

**-మానవత్వం చాటుకున్న షకీల్**

**నాలుగేళ్ల పాపకు రూ.50వేలు ఆర్థికసహాయం**

**- తమ గొప్ప హృదయాన్ని చాటిచెప్పిన ముస్లిం కుటుంబం**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 6,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన విశ్రుతప్రియాన్సిని అనే నాలుగు సంవత్సరాల పసిబిడ్డకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తే తప్ప నయంకాని బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అవసరం పడింది.ఉన్నదంతా ఊడ్చిపెట్టిన తల్లిదండ్రులు బిడ్డను బ్రతికించుకునేందుకు దాతల సహకారాన్ని అర్థించారు. పసిబిడ్డ పరిస్థితి చూసి చలించిన మహబూబాబాద్ లోని మార్వాడీబజారులోని క్లాసిక్ కూలర్స్ అండ్ హెూమ్ నీడ్స్ యజమాని మహ్మద్ షకీల్ మానవత్వంతో స్పందించారు.తాను మహ్మదీయుడైనా ఆపదలో ఉన్నది హిందుమతస్తుడైన కష్టంలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు షకీల్ ఓ...భారతీయుడిగా స్పందించాడు.బాధిత... కుటుంబాన్ని తన ఇంటికి పిలిచి ధైర్యం చెప్పి అక్షరాల యాభైవేల రూపాయలను అందజేసి తన గొప్ప మనసును చాటిచెప్పాడు. భగవంతుడు ఆ.. పసిబిడ్డను కాపాడాలని ప్రార్థన (దువా) చేశాడు.తమ బిడ్డ కష్టం చూసి చలించిపోయి సహాయానికి, మానవత్వానికి మతం లేదని చాటిచెప్పిన షకీల్ మరెంతో మందికి స్ఫూర్తి కావాలని మతసామరస్యానికి ఆయన చిరునామా గా నిలిచిన షకీల్ భాయ్ ను పలువురు అభినందనలు తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

డోర్నకల్ 06: మేజర్ న్యూస్ (సూర్య)మండల వ్యాప్తంగా గుడుంబా నిర్మూలనకు అధికారులు నడుం బిగించారు.తండాల్లో గుడుంబా స్థావరాలపై వరుస దాడులు చేస్తున్నారు గురువారం మండలంలోని హున్యతండా, బోడహట్య తండాల్లో దాడుల్లో రెండున్నర క్వింటాల బెల్లం, 46లీటర్ల సారా,1000లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి6 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ రంగశాయిపేట మాజీ కార్పొరేటర్ బోలుగొడ్డు సారయ్య సతీమణి బోలుగొడ్డు విమలదేవి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య.వీరి తో దశదిన కార్యక్రమంలో మాజీ మేయర్ గుండా ప్రకాష్, కార్పొరేటర్లు గుండేటి నరేందర్,బస్వరాజు శ్రీమాన్,దిడి కుమారస్వామి,మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ, పోషాల పద్మ, బాసాని శ్రీనివాస్,ధూపం సంపత్, బిల్ల శ్రీకాంత్,జన్ను రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల రాజు, కరాటే ప్రభాకర్,చాగంటి శ్రీనివాస్,బొలుగొడ్డు శ్రీనివాస్,డాక్టర్ హరి రమాదేవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



దంతాలపల్లి, ఫిబ్రవరి06 (సూర్య న్యూస్):పద్మశ్రీ అవార్డు గ్రహీత,మాదిగ రిజర్వేషన్ పోరాట వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను గురువారం హైదరాబాద్ లక్డికాపూర్ లో మహబూబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.ఆయనను కలసిన వారిలో జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్,దంతాలపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమవరపు లింగయ్య మాదిగ,భార్గవ్,మద్దిరాల పరుశరాములు, మహేందర్,కొత్తపల్లి వెంకన్న,చంచల వెంకన్న,నాగేష్ పరుశరాములు,ధర్మారావు తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - పల్లె దవాఖాన డాక్టర్ వాణి



దంతాలపల్లి, ఫిబ్రవరి 6 (సూర్య న్యూస్): ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల నివారణ కొరకు టైఫాయిడ్, మలేరియా,డెంగ్యూ విష జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దముప్పారం పల్లె దవాఖానా డాక్టర్ వాణి అన్నారు.గురువారం మండలంలోని రామానుజపురం గ్రామంలో పల్లె దవాఖానా ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరంలో డాక్టర్ వాణి 50 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.8 మందిని ఫైలేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రభుత్వం నుండి అందించే కిట్లను వారికి పంపిణీ చేశారు.శిబిరంలో ప్రత్యేకంగా బీపీ,షుగర్ ఉన్న వ్యాధిగ్రస్తులను పరీక్షించి వారికి నెలకు సరిపడా మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో గ్రామ నాయకులు,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం కోసం బడ్జెట్ లో 5వేల కోట్లు కేటాయించాలి







## చేపల అమ్ముకునే చోటనే శాశ్వత రిటైల్ చేపల మార్కెట్లను నిర్మించాలి

## డిఎఫ్ సిఎస్ హైదరాబాద్ చైర్మన్ కొప్పు పద్మ

హనమకొండ టౌన్, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య , మత్స్యకారుల సంక్షేమం కోసం బడ్జెట్ లో 5 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని డిఎఫ్ సిఎస్ హైదరాబాద్ చైర్మన్ కొప్పు పద్మ అన్నారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ సెమినార్ హాల్ లో తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం హనుమకొండ జిల్లా సదస్సు టిఎంకెఎంకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ అధ్యక్షతన నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న కొప్పు పద్మ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మత్స్య వృత్తి పై ఆధార పడి ప్రత్యక్షంగా మూడు కోట్ల మంది మత్స్య కారులు ఉపాధి పొందుతున్నారని చెప్పారు. దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని మత్స్య సంపద ఎగుమతుల ద్వారా సంపాదిస్తున్న మత్స్యకారులకు 2025 సంవత్సర బడ్జెట్ లో నామ మాత్రంగా కోటాయించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో మత్స్య కారుల సంక్షేమానికి 5వేల కోట్లు కేటాయించి మత్స్య కారుల అభివృద్ధికి ఖర్చు చేయాలని పద్మ డిమాండ్ చేశారు. ప్రజలకు చేపల పోషక ఆహార విలువలను అందించే చేపలను తినాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేయాలన్నారు. ప్రతి మత్స్య కారుల సోసైటికి , మహిళా సోసైటికి పూర్తి సబ్సిడితో 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గంగ పుత్ర హౌసింగ్ సోసైటి చైర్మన్ డోలి రాజలింగం , టిఎంకెఎంకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో, గ్రేటర్ వరంగల్ పరిధిలో కార్పొరేషన్ తో మత్స్య మహిళలు చేపలు అమ్ముకుంటున్న చోటనే చేపల మార్కెట్ల ను నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు నిమ్మల మహేందర్, జునాగరి దుర్గయ్య, రవి, పిట్టల రవి, మోరే కుమార్, సమ్మయ్య, భానుచందర్, పవన్, హిమబిందు, రాధికా, కుక్కల సరోజన, మమతా, సమ్మక్క, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్లో దారి దోపిడి దొంగల హల్ చల్



## రాత్రి వేళల్లో బీహార్ ని తలపిస్తున్న వరంగల్

## కాపు కాచి దాడి చేసిన దొంగలు

## లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి6 మేజర్ న్యూస్ (సూర్య)దారి దోపిడి దొంగల తో రాత్రి అయితే చాలు వరంగల్ బీహార్ ను తలపిస్తుందని నగర వాసులు అంటున్నారు.

దొంగతనాలు,చైన్స్ స్నాచింగ్ లే కాకుండా దారి దోపిడి కేసులు కూడా నమోదు అవుతున్న పరిస్థితుల్లో వరంగల్ లో కనిపిస్తున్నాయి.ఫైనాన్స్ కంపెనీల ప్రోత్సాహంతో పలు కన్సల్టెన్సీ ల ముసుగులో దోపిడీలకు పాల్పడుతున్న దుండగులు దారి కాచి దాడికి తెగబడ్డారు.స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం గత రాత్రి లేబర్ కాలనీ నుండి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వెళ్లే 80 ఫీట్ల రోడ్డు లో లారీ డ్రైవర్ పై పదిమంది యువకులు లారీపై ఫైనాన్స్ పెండింగ్ లో ఉందంటూ దారి దోపిడీకి యత్నం చేశారన్నారు. డ్రైవర్ వద్ద ఉన్న డబ్బులను లాక్కొని లారీని సైతం ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసినట్టు దుండగుల ప్రవర్తన ఉందని అన్నారు.

అడ్డుకోవడానికి ప్రయత్నించిన లారీ డ్రైవర్ ను లారీలో నుంచి తోసేయడంతో లారీ చక్రాల క్రింద చక్రాల కింద పడిపోయిన డ్రైవర్ కాలు నుజ్జు నుజ్జైన కూడా ఒదులకూండా దాడి కి పూనుకున్నారని తెలిపారు.

ఈ సంఘటన లో డ్రైవర్ ప్రాణాలు దక్కినప్పటికీ తీవ్ర గాయాలైనట్లు సమాచారం.గొడవ జరుగుతున్న సన్నివేశాన్ని

గమనించిన స్థానికులు అడ్డుకోవడంతో పరారైన దారి దోపిడి దుండగుల పై ఏనుమాముల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా సిఐ అధ్వర్యంలో విచారణ చేపట్టినట్లు సమాచారం.ఇంకా వివరాలు తెలువాల్సివుంది.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

## ఎస్ ఐ మురళీధర్ రాజ్..

కేసముద్రం,ఫిబ్రవరి 6: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు గురువారం కోమటిపల్లి గ్రామంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పోలీసు సేవలపై, చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత ప్రమాణాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.



# ప్రైవేటు వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకున్న 24 గుంటల ప్రభుత్వ భూమి

### బోర్డు పాతిన రెవెన్యూ సిబ్బంది

### విషయం తెలవని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు

### ఆక్రమనలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

ధర్మసాగర్ ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన నోముల మోహన్ రెడ్డి సర్వేనెంబర్ 1058 లో ప్రభుత్వ భూమి అయిన 24 గుంటలను ఆక్రమించుకున్నారని ఆ భూమి ప్రభుత్వానికి చెందుతుందని స్థానిక ఎంఆర్ఓ సాధానందం తెలిపారు. గత కొంతకాలంగా ఈ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉందన్న విషయం తన దృష్టికి రాగా సర్వేయర్, ఆర్ ఐ లతో సర్వే చేయించి కొలతలు వేసి ఆక్రమించుకున్న భూమికి నాలుగు వైపులా సరిహద్దులు నాటినట్లు ఎమ్మార్వో తెలిపారు. ఈ భూమిలో ఎవరైనా అక్రమంగా చొరబడితే చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వా దేశం సారంగా ఈ భూమిని ప్రభుత్వ అవసరాలకు వాడుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం ఇలా నిర్ణయిస్తే అలాగే ఈ భూమి ఉంటుందని ఆయన అన్నారు.



**నిరుపేదల ఇండ్లపై కన్నేసిన విలేకరులు**

సర్వేనెంబర్ 1058 లోని ప్రభుత్వ భూములు గత కొంతకాలంగా కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు గుడిసెలు వేసుకున్నారు. ఈ గుడిసెలోకి అనుకొని ఉన్న 24 గంటల భూమిని ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉందని ప్రభుత్వ అధికారులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంతో కొంతమంది విలేకరులని చెప్పుకునేవారు తప్పుడు వార్త సోషల్ మీడియాలో ప్రచారం చేయటం ఏంటని గ్రామస్తులంటున్నారు. ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు గుర్తిస్తే నిరుపేదల ఇండ్లపై కన్నేసిన విలేకరులు అంటూ సోషల్ మీడియాలో హల్చల్ చేయటంతో ప్రభుత్వాధికారులు, కమ్యూనిస్టు నాయకులు కంగుతిన్నారు. తండ్రి సిపిఐ అయితే కొడుకు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ పేరుతో కమ్యూనిస్టు స్థలాలు విలేకరులు ఆక్రమించుకుంటున్నారని ముందస్తుగా విలేకరులపై బురద జల్లడం ఎంతవరకు సమంజసమని అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం కేటాయిస్తేనే ఎవరికైనా ఇళ్లస్థలాలు వస్తాయన్న విషయం తెలిసినప్పటికీ విలేకరులపై బురద జల్లుతూ, ఆక్రమించుకుంటున్నారని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నిస్తున్నారు. సిపిఐ పార్టీ గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెల పోరాటం చేస్తుందని ఆ గుడిసెలకు పూర్తి మద్దతు ఇచ్చిన విలేకరులపై బురద జల్లుతూ విలేకరులు భూ అక్రమన దారులంటూ చిత్రీకరించిన సదరు వ్యక్తిపై ప్రచురించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రజలనుకుంటున్నారు. ధర్మసాగర్ మండలంలో సిపిఐ లిబరేషన్ పార్టీ అనేది లేదని సిపిఐ జెండాల వెనుక నిలబడి లిబ్రేషన్ పార్టీ వాళ్లు విలేకరులపై బురదజల్లడంతో సిపిఐ నాయకులకు సంబంధం లేదని చర్చించుకుంటున్నారు. తండ్రి సిపిఐ అయితే కొడుకు వేరే పార్టీలో ఉండి సిపిఐ జెండా కింద మాట్లాడటం సిపిఐ నాయకులను ఒకింత కలవరపెడుతుంది. ఈ విషయమై జిల్లా పార్టీ కార్యదర్శి బిక్షపతి ని వివరణ కోరగా విలేకరులపై ఆరోపణ చేస్తున్న వ్యక్తి కి మా పార్టీకి ఇలాంటి సంబంధం లేదని అన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరం

### వరంగల్ పోలీస్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఎన్ రవి

### జిల్లాలో గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన సదస్సులు

### 18 సంవత్సరాల పిల్లలను పని లో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి6 మేజర్ న్యూస్ సూర్య బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరి బావ సామ్యం అవసరమని వరంగల్ పోలీస్ అడిషనల్ డిసిపి ఎన్ రవి అన్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి మాసంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం పై బాలల సంరక్షణ అనే అంశంపై సమీక్ష సమావేశం పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలు,ఎన్జీవోల ప్రతినిధులతో హనుమకొండ లోని అసూంత భవన్ నందు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఎఫ్ ఎమ్ ఎమ్ సాంఘిక సేవ సంస్థ సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ రవి మాట్లాడుతూ సమాజంలో పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖలు బాలల సంరక్షణ కొరకు పనిచేసినా కూడా ఇంకా బాలల హక్కుల ఉల్లంఘన వివిధ రూపాల్లో సమాజంలో జరుగుతుందని బాలలను వారి అమాయకత్వాన్ని పేదరికాన్ని ఆసరా చేసుకుని కొందరు స్వార్ధపరులు వాళ్ళని బాల కార్మికులుగా మార్చుతున్నారని అన్నారు. అంతేగాక వాళ్లను వేధింపులకు గురి చేస్తున్నారని బాలల హక్కుల పరిరక్షణలో బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని దీనికి అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు.

జనవరి2025 మాసంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో అందరూ ఐక్యంగా, సమన్వయంగా మంచి ఫలితాలు సాధించారని దీని ద్వారా 162 మంది పిల్లల్ని రెస్క్యూ చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.అయితే ఇంకా బాల కార్మికులను ఆయా సంస్థలలో, ఆయా పని పని ప్రదేశాలలో నియమించుకుంటున్నారని ఎవరైనా 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టుకున్నట్లయితే వారి పైన కఠిన





చర్యలు తీసుకుంటామని అవసరమైతే పోలీసు కేసులతో పాటు వారిని బైండోవర్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాలల సంరక్షణ విషయంలో పోలీస్ కమిషనర్ సహకారంతో ప్రతి పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ స్థాయి అధికారి ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కొరకు అందరు కలిసి పనిచేయడానికి ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు.జిల్లాలో డ్రగ్స్ ,గంజాయి లాంటి వాటి బారిన బాలలు పడకుండా పూర్తిగా అరికట్టే చర్యలు తీసుకుంటామని సూచించారు.రానున్న రోజులలో బాలల సంరక్షణ కొరకు ఆచరించాల్సిన అంశాలను యాంటీ హ్యూమన్ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మరియు ఈ యొక్క కార్యక్రమంలో వే ఫార్వర్డ్ అండ్ చైల్డ్ ప్రొడక్షన్ అంశం పైన పూర్తిస్థాయిలో వరంగల్ హనుమకొండ, జనగాం జిల్లాలలో బాలల సంరక్షణ కొరకు అందరము కలిసి సమన్వయంగా పనిచేస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ చైల్డ్ లేబర్,డ్రాపోర్ట్స్ పిల్లల కొరకు ప్రత్యేకమైన కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అంతేకాకుండా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా 100 రోజులు వివిధ వర్గాలతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి రాజమణి హాజరై మాట్లాడుతూ బాలల సంరక్షణలో తల్లిదండ్రుల పాత్రతో పాటు సమాజ బాధ్యత కూడా ఉంటుందని కాబట్టి సమాజంలో అన్ని వర్గాలకు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్,%దీ=దీ% శాఖలు అన్ని కలిసి పనిచేసేలా చొరవ చూపుతామని తెలిపారు.ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాల నుండి ఎంపిక చేయబడిన పోలీసు మరియు ఇతర శాఖల అధికారులకు ఎన్జీవో ప్రతినిధులకు బాలల సంరక్షణ కృషి చేసినందుకు గాను ప్రశంసా పత్రాలను అడిషనల్ డీసీపీ ,ఎన్ రవి గారు మరియు ఇతర అధికారులు అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ కార్యక్రమ సమన్వయకర్తగా హరించగా హనుమకొండ, వరంగల్ జనగాం జిల్లాల బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్రావు, కే వసుద, ఉప్పలయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పి సుధాకర్ ,కే దామోదర్ , రాజేంద్రప్రసాద్ రామలీల సుజాత ,డాక్టర్ మధు ,సహిదా ,శ్రీలత,.ప్రవీణ్ కుమార్ శ్రీదేవి , రవికాంత్,బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ అవంతి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్లు కే భాస్కర్, శ్వేత, రవికుమార్ పోలీసు సిబ్బంది,అజయ్ కుమార్ ,ఫీల్డ్ క్వానిటరీ సుదర్శన్ అండ్ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ విభాగం ఎస్సై ఫిలిప్స్, సిబ్బంది భాగ్యలక్ష్మి, సంయుద్దీన్, శ్రీనివాస్, రామారావు కార్మిక శాఖ నుండి సహాయ కార్మిక అధికారులు చాణక్య ,వినోద్ కుమార్, రాజకుమారి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీస్,ఎక్సైజ్ ఉమ్మడి దాడులు

### 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

### 20 లీటర్ల నాటుసారాయి స్వాదీనం

### ముగ్గురిపై కేసు నమోదు

కేసముద్రం,ఫిబ్రవరి 6:ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ ఫోర్స్ మెంట్ వి బి కమలహాసన్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు గూడూరు ఎక్సైజ్ ఎస్ఐ ఎస్ రాజేశ్వరి,కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం ఇనుగుర్తి మండలంలోని లాలు తండా,శివరామ్ తండాలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై ఉమ్మడిగా దాడులు నిర్వహించినట్లు గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి తెలిపారు.ఈ దాడులలో 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారాయిని, 20 కిలోల బెల్లం, 2 కిలోల పటిక స్వాధీనం చేసుకుని లాలు తండా కు చెందిన ముగ్గురి పై కేసు నమోదు చేయడం జరిగింది.తదనంతరం ఎస్ఐ మురళీధర్ రాజ్, రాజేశ్వరి లాలు తండా వాసులకు నాటు సారాయి దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, నాటు సారాయి తయారు చేసిన, రవాణా చేసిన, అమ్మిన అలాగే నాటు సారాయికి నల్ల బెల్లం అమ్మిన, రవాణా చేసిన మారిన చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించబ డతారని, అలాగే గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి యువత బానిసలుగా మారవద్దని, మంచిగా చదువుకొని సన్మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

